జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ బుధవారం 3 జూన్ 2026 సంపుటి : 01 సంచిక : 160 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## రుద్రమ్-2 క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన రక్షణశాఖ

- అత్యంత కచ్చితత్వంతో లక్ష్య ఛేదన
- సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానం నుంచి రుద్రమ్-2 క్షిపణి ప్రయోగం
- అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించిన క్షిపణి



## బ్లాక్ అండ్ వైట్ సూట్ వేసుకోవడానికి కారణం ఇదే

- డ్రెస్‌కోడ్‌పై సీఎం విజయ్ క్లారిటీ!
- ముఖ్యమంత్రి అయ్యాక విజయ్ తొలి బహిరంగ సభ
- డీఎంకే దుష్ట శక్తి, అన్నాడీఎంకే పతనమైన శక్తి అంటూ ప్రతిపక్షాలపై సీఎం ఫైర్!
- తమిళనాడు ప్రజలు తనను కేవలం ముఖ్యమంత్రిని చేయలేదు
- రాష్ట్రానికి 'ప్రథమ సేవకుడిని' చేశారు

## పుష్కరాలకు ముందే

# పోలవరం పూర్తి



- గోదావరి పుష్కరాలు.. 525 పుష్కర ఘాట్లు
- రూ. 3 వేల కోట్లతో వివిధ అభివృద్ధి పనులు
- సీఎం చంద్రబాబు అధికారులకు అదేశాలు

**అమరావతి**

గోదావరి పుష్కరాల కోసం రాష్ట్రంలోని పోలవరం, ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో పుష్కరాల పనులు జిల్లాల్లో 525 ఘాట్లను పుష్కరాల కోసం సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. గోదావరి పుష్కరాలు 2027 నిర్వహణపై మంగళవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు వివిధ శాఖలతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అఖండ గోదావరి అభివద్ధి ప్రాజెక్టు సమగ్రంగా ఉండాలి. అత్యంత ప్రతిష్టాత్మకంగా గోదావరి పుష్కరాలను నిర్వహించేందుకు అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలి. 2027 గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తి చేసి జాతికి అంకితం చేసేలా చర్యలు. ఇటీవల ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి చేసిన సూచనల్ని పరిగణనలోకి తీసుకుని పనులు చేపట్టాలి. పుష్కరాల నిర్వహణతో పాటు రాజమహేంద్రవరం లాంటి నగరం ఓ మెగాసిటీగా అభివద్ధి అయ్యేలా - మిగతా3లో



## కేరళ పర్యటనకు పర్యాటక శాఖ

# మంత్రి దుర్గేష్

### ప్రతిష్టాత్మక అవార్డు అందుకోనున్న మంత్రి

**అమరావతి**

'బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్'గా ఆంధ్రప్రదేశ్ ఎంపికైన నేపథ్యంలో గురువారం కేరళలో నిర్వహించనున్న కార్యక్రమంలో జీటీఎం ఎక్స్ పో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రతిష్మాత్మక అవార్డు అందుకోనున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం ఆయన కేరళ బయలుదేరి వెళ్లారు. కూటమి - మిగతా3లో

## కేంద్రం తెచ్చిన మార్పులు.. ఏపీకి ఇబ్బందులు

లాటరైట్ మైన్ వర్గీకరణలో జరిగిన మార్పులపై స్పందించాలి

కేంద్రం గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి సీఎం చంద్రబాబు లేఖ





## కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా సిద్ధరామయ్య నియామకం

### సీడబ్ల్యూసీ సభ్యుడిగా సిద్ధరామయ్యను నియమించిన అధిష్ఠానం

కర్ణాటక సీఎం పదవికి రాజీనామా చేసిన సిద్ధరామయ్యకు కాంగ్రెస్ పార్టీ కీలక పదవి ఇచ్చింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సభ్యుడిగా నియమించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు.



## తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా

# తప్పులేదు



- తెలంగాణ కాంగ్రెస్ నేతలపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆగ్రహం
- రాష్ట్రానికి అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదని ధ్వజం
- తెలంగాణలో ప్రజలు నమ్మేవరకు పనిచేస్తామని ప్రకటన
- తెలంగాణలో జనసేన ఉంటుంది - మేం పోటీచేసి తీరుతాం
- 2029 ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తుందని ప్రకటన
- బీజేపీ తనతో కలిసి వస్తుందో లేదో తెలియదని వెల్లడి
- జాతీయ పార్టీ కాంగ్రెస్ ప్రాంతీయ వాదం మాట్లాడవచ్చా



## 'మక్కల్ శక్తి అయ్యక్కం' అన్నామలై కొత్త పార్టీ పేరు ఇదేనా?

- పుట్టినరోజు నాడే ముహూర్తమా?
- అన్నామలై కొత్త పార్టీని పెట్టబోతున్నట్లు తమిళనాడులో జోరుగా ప్రచారం
- తన పుట్టిన రోజు నాడు కొత్త పార్టీని స్థాపిస్తారని ఊహాగానాలు
- మరో రెండు రోజుల్లో రానున్న క్లారిటీ

## దేశ ప్రగతికి ఆరోగ్య సంరక్షణే

# కేంద్ర బిందువు

- ఎన్టీఆర్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్
- పలువురు విద్యార్థులకు పట్టాలు ప్రదానం
- అందరికీ సమానంగా చేరువయ్యే వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోంది
- వైద్య రంగానికి విశిష్ట సేవలను యూనివర్సిటీ అందించింది



**విజయవాడ**

ఆరోగ్య సంరక్షణ దేశ ప్రగతికి కేంద్ర బిందువుగా మారిందని, నాణ్యమైన, అందుబాటులో ఉండే, అందరికీ సమానంగా చేరువయ్యే వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోందని రాష్ట్ర గవర్నర్, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం కులపతి జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 29వ, - మిగతా3లో

## భారత్-నేపాల్ సరిహద్దు వివాదం

- మూడో పక్షం జోక్యానికి నో ఛాన్స్?
- నేపాల్‌తో బార్డర్ విషయంపై స్పందించిన భారత్
- పొరుగు దేశం నేపాల్‌తో సరిహద్దు వివాదాల పరిష్కారానికి తృతీయ పక్షాలు అవసరం లేదని వెల్లడి
- ఇరు దేశాల ద్వైపాక్షిక యంత్రాంగాలు ఉన్నాయన్న ఇండియా



# కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం గజ్జనపూడి లో ఉపాధి హామీ పనులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి

**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్(జూన్ 2)**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయంటూ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్, అధికార దుర్వినియోగానికి పాల్పడుతునాడంటూ పలువురు బహిరంగశీగానే ఆరోపిస్తున్నారు పథకం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి శ్రామికులు తెలిపిన వివరాలు ప్రాకారం ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాలకు నిజంగా శ్రమించి పనిచేసే కూలీలకు బదులుగా, ఫీల్డ్ అసిస్టెంట్ తనకు సంబంధించిన బంధువులు, సన్నిహితులు, అనుచరులను ఆటోల్లో పనుల ప్రదేశాలకు తరలిస్తున్నట్లు ఆరోపించారు. అక్కడ కొద్దిసేపు మాత్రమే ఉండి,హాజరు నమోదు చేయించికుని, పనులు చేసినట్లుగా మస్టర్ రోల్స్‌లో నమోదు చేసి, అనంతరం వారిని తిరిగి ఇళ్లకు పంపిస్తున్నారని వాపోయారు.ఇక మరోవైపు, మండుటెండల్లో గంటల తరబడి కష్టపడి పనిచేస్తున్న నిజమైన కూలీలు తగిన గుర్తింపు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని





గ్రామస్థులు పేర్కొంటున్నారు. వాస్తవంగా శ్రమించిన కూలీలకు, కేవలం హాజరు నమోదుతోనే పనులు చేసినట్లుగా చూపబడుతున్న వారికి ఒకే విధంగా వేతనాలు చెల్లించడం అన్యాయమని వారు విమర్శిస్తున్నారు.ఉద్దేశపూర్వకంగా జాబు కారులను డిలీట్ చేస్తున్నారని,జాబ్ కార్డుల కోసం వచ్చిన కొంతమంది పేదలను వారి కులాల పేర్లతో వ అవమానకరంగా మాట్లాడటం వంటి ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని, ఇటువంటి ప్రవర్తన ప్రభుత్వ సేవల స్ఫూర్తికి విరుద్ధమని, దీనిపై కూడా విచారణ జరగాలని వారు కోరుతున్నారు.గ్రామంలో జరుగుతున్న ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. మస్టర్ రోల్స్, హాజరు నమోదులు, పనుల ప్రదేశాల్లోని వాస్తవ పరిస్థితులు, కూలీల వివరాలు, జాబ్ కార్డుల జారీ మరియు తొలగింపు ప్రక్రియలను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుతున్నారు.

# 'మక్కల్ శక్తి అయ్యక్కం' అన్నామలై కొత్త పార్టీ పేరు ఇదేనా?

తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె. అన్నామలై కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ఆ రాష్ట్రంలో జోరుగా ప్రచారం జరుగుతోంది. కాషాయ పార్టీని వీడి తన పుట్టిన రోజున (జూన్ 4న) అన్నామలై 'మక్కల్ శక్తి అయ్యక్కం' పేరిట కొత్త పార్టీని స్థాపించబోతున్నట్లు తమిళనాడు చర్చ మొదలైంది. అన్నామలై బీజేపీలో అసంతృప్తితో ఉన్నారని వస్తున్న ఊహాగానాల నడుమ ఈ వార్తలు వెలువడ్డాయి. అయితే ఇదే విషయంపై అన్నామలైను చెన్నై విమానాశ్రయంలో మీడియా ప్రశ్నించగా, రెండు రోజుల్లో తన వైఖరిని స్పష్టం చేస్తానని సమాధానమిచ్చారు. దీంతో అన్నామలై విజయ్‌లా కొత్త పార్టీ పెడతారా? లేదంటే బీజేపీలోనే కొనసాగుతారా? అనే విషయం మరికొద్ది రోజుల్లో తేలిపోనుంది.

తమిళనాడులో మరోసారి రాజకీయ ఉత్కంఠ

ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు త్రిభాషా విధానాన్ని అమలు చేయడంపై సీబీఎస్ఈ చేసిన ప్రకటనను అన్నామలై వ్యతిరేకించడం, ఆ నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయడం వంటి అంశాలు ఆయన తన సొంత పార్టీని ప్రారంభించేం దుకు సన్నద్ధమవుతూ కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారనే ఊహాగానాలకు మరింత ఆజ్యం పోశాయి. దీంతో తమిళనాడులో మరోసారి రాజకీయ వేడి రాజుకుంది.



**డీఎంకేపై దూకుడుగా**

2021లో తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అన్నామలై అప్పటి అధికార డీఎంకే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ అనేక సమావేశాలు నిర్వహించారు, అలాగే 'ఎన్ మణ్ ఎన్ మక్కల్' (నా నేల, నా ప్రజలు) పేరిట పాదయాత్ర చేశారు. డీఎంకే ప్రభుత్వంలో అవినీతి జరుగుతోందంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ విమర్శలు ప్రజల్లో బాగా చర్చనీయాంశం అయ్యాయి. దీని ఫలితంగా అన్నామలైపై డీఎంకే పరువునష్టం దావా కూడా వేసింది. 2021లో జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం టీటీవీ దినకరన్, మాజీ ముఖ్యమంత్రి ఓ. పన్నీర్‌సెల్వంలను అన్నాడీఎంకేలోకి తీసుకురావడంలో కూడా అన్నామలై కీలక పాత్ర పోషించారు.

**బీజేపీతో విభేదాలు ఎప్పుడు మొదలంటే?**

2026 తమిళనాడు శాసనసభ ఎన్నికలకు ముందు అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకోవాలని బీజేపీ నిర్ణయించింది. ఆ సమయంలో అన్నామలైని తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించింది. నైనార్ నాగేంద్రన్‌ను కొత్త బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించింది. తన స్థానంలో నాగేంద్రన్‌ను రాష్ట్ర బీజేపీ చీఫ్‌గా నియమించినప్పటి నుంచి ఆయన బీజేపీతో అంటిముట్టనట్లుగా వ్యహరిస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొనట్లేదు. ఈ అంతర్గత విభేదాలకు నిదర్శనంగానే ఇటీవల జరిగిన తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయకూడదని అన్నామలై నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అన్నామలై పోటీ చేయాలని బీజేపీ జాతీయ నాయకత్వం పదేపదే పట్టుపట్టినప్పటికీ, ఆయన ఆ అభ్యర్థనను పూర్తిగా తిరస్కరించారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి మూడో స్థానానికి పరిమితం అయ్యింది. బీజేపీ కేవలం ఒక్క నియోజకవర్గంలో మాత్రమే విజయం సాధించింది. ఈ నేపథ్యంలో అన్నామలై తన పుట్టినరోజున (జూన్ 4వ తేదీన) 'మక్కల్ శక్తి అయ్యక్కం' అనే తాత్కాలిక పేరుతో ఒక కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించనున్నారని గత వారం రోజులుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే అన్నామలైకి పార్టీలో మరింత కీలకమైన బాధ్యతలు అప్పగించే అవకాశం ఉండడంతో ఆయన పార్టీని వీడే అవకాశం లేదని బీజేపీకి చెందిన ఒక వర్గం తెలిపింది. విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగంకు ప్రత్యామ్నాయంగా అన్నామలై కొత్త పార్టీని స్థాపించాలని కోయంబత్తూరులోని ఆయన మద్దతుదారులలో కొందరు అభిప్రాయపడుతున్నారు. కోయంబత్తూరు వీధుల్లో అన్నామలై ఫొటోలతో ఉన్న పోస్టర్లను పెట్టారు.

**మంచి ఉద్యోగాన్ని వదులుకుని!**

ఐపీఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసిన అన్నామలై కొన్నేళ్ల క్రితం బీజేపీలో చేరారు. అనతి కాలంలో పార్టీపై పట్టు సాధించి తమిళనాడు బీజేపీ యూనిట్‌కు అధ్యక్షుడు అయ్యారు. ఆ తర్వాత విపక్షాలను ఎండగడుతూ పార్టీని ముందుకు తీసుకెళ్లారు. అయితే తాజాగా ఆయన కాషాయ పార్టీని వీడనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒక వేళ అన్నామలై బీజేపీని వీడితే ఆ పార్టీని చాలా నష్టమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# 'బ్లాక్ అండ్ వైట్ సూట్ వేసుకోవడానికి కారణం ఇదే'

ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న హార్స్ ట్రేడింగ్ ఆరోపణలను తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తీవ్రంగా ఖండించారు. అసలు డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలే తెరవెనుక చేతులు కలిపి తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కుట్రలు చేశాయని ఆరోపించారు. మే 10న తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం విజయ్ తొలిసారిగా తిరుచ్చిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీపై, ప్రభుత్వంపై నిరంతరం విమర్శలు గుప్పిస్తున్న డీఎంకేపై విజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎంకే అనుసరిస్తున్న 'కుటుంబ రాజకీయాల' వల్లే ఆ పార్టీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసిందని ఎద్దేవా చేశారు. తమిళనాడు ప్రజలు తనను కేవలం ముఖ్యమంత్రిని చేయలేదని, రాష్ట్రానికి 'ప్రథమ సేవకుడిని' చేశారని భావోద్వేగంగా పేర్కొన్నారు. డీఎంకే తమను ఎంతగా వ్యతిరేకిస్తే అది రాబోయే రోజుల్లో తమ పార్టీకే రాజకీయంగా మరింత మేలు చేకూరుస్తుందని విజయ్ ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ుఎంఖ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న విపక్షాల తీరును తప్పుపట్టారు. ఎన్నికల్లో కులం, మతం, ఓటుకు నోటు వంటి అడ్డంకులను తమ పార్టీ బద్దలు కొట్టిందని తెలిపారు.

**సూట్ ఎందుకంటే?**




తమిళనాడు ఎన్నికల్లో ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి అయ్యాక విజయ్ బ్లాక్ అండ్ వైట్ సూట్‌లోనే కనిపిస్తున్నారు. ఆయన అన్ని అధికారిక కార్యక్రమాలకు ఆ డ్రెస్? కోడ్?లోనే హాజరవుతున్నారు. అయితే ఈ సభకు మాత్రం విజయ్ సూట్?లో కాకుండా వైట్ ఔట్?ఫిట్?లో వచ్చారు. దీంతో 'బహిరంగ సభకు సూట్‌లో ఎందుకు రాలేదు?' అని ఒకరు అడిగారు. దీనికి విజయ్ జవాబిచ్చారు. ఆయన ఎందుకు బ్లాక్ అండ్ వైట్ సూట్ ధరిస్తున్నారో స్పష్టతనిచ్చారు. తాను అన్ని విషయాల్లో పారదర్శకంగా, నిరాడంబరంగా ఉంటానని చెప్పేందుకే అలా వైట్ అండ్ బ్లాక్ సూట్ వేసుకుంటున్నట్లు చెప్పారు. అలాగే అది ఉన్నతాధికారులు మాత్రమే వేసుకునే డ్రెస్ కోడ్ కాదు కదా? అంటూ సరదాగా అన్నారు.

**డీఎంకే రియాక్షన్!**

విజయ్ ఆరోపణలపై డీఎంకే స్పందించింది. ఆయన ఇంకా ఎన్నికల ప్రచారం మూడ్?లోనే ఉన్నారని, రాష్ట్రానికి బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి మూడ్?లోకి రావాలని డీఎంకే నాయకుడు డాక్టర్ ఎజిలన్ నాగనాథన్ ఎద్దేవా చేశారు. తిరుచ్చి బహిరంగ సభలో టీవీకే అధినేత విజయ్ ప్రసంగం తర్వాత ఆయన తమిళనాడు ముఖ్యమంత్రిగా మాట్లాడుతున్నారా? లేదా ఒక పార్టీ నాయకుడిగా మాట్లాడుతున్నారా? అనే విషయం ప్రజలను గందరగోళానికి గురిచేసిందని ఆయన పేర్కొన్నారు. "ముఖ్యమంత్రి విజయ్ ఇంకా ప్రచార ధోరణిలోనే ఉన్నారు. ఆయన ప్రతిపక్ష పార్టీ నాయకుడిగానో లేదా రాజకీయ పార్టీ నాయకుడిగా ఉన్నట్లు కనిపిస్తోంది. కానీ విజయ్ ముఖ్యమంత్రి ధోరణిలోకి మారాలి. ప్రజలు ఆయనకు ఓటు వేసి పూర్తి అధికారాన్ని ఇచ్చారు. ఆ అధికారంతో తమిళనాడు ప్రజల కోసం ఏమి చేస్తారో చెప్పాలి. దానికి బదులుగా, ఆయన అధికారంలోకి రాకముందు ఉపయోగించిన అవే ఉపన్యాసాలు, ఎన్నికల వ్యూహాలను పునరావృతం చేస్తున్నారు" అని సోమవారం చెన్నైలో మీడియా సమావేశంలో అన్నారు.

## ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి.

వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమా మహేశ్వరరావు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 2.** గత ఎన్నికల ప్రచారం లో చంద్రబాబు తెలుగుదేశం అధికారం లోకి వస్తే ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3,000 చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చారని ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమా మహేశ్వర రావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు పూర్తవుతున్నా ఆ హామీ అమలు కాలేదన్నారు. చంద్రబాబు హామీ ని బట్టి లెక్కిస్తే ఒక్కో నిరుద్యోగికి ఇప్పటివరకు సుమారు రూ.72 వేల నిరుద్యోగ భృతి అందాల్సి ఉందన్నారు. 2025 మెగా డీఎస్సీకి 16,347 పోస్టులు ప్రకటించగా, మొత్తం 3,12,429 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. అంటే ఉద్యోగాలు పొందే వారు కొద్ది మంది మాత్రమే కాగా...మిగిలిన 2,96,082 మందికి పైగా అభ్యర్థులు మరోసారి నిరుద్యోగులుగానే మిగిలిపోయే పరిస్థితి కనిపిస్తోందన్నారు. అదే విధంగా సుమారు ఒక కోటి ఏభై లక్షలకు పైబడి నిరుద్యోగులు ఈ రాష్ట్రంలో ఉన్నట్టు తెలుస్తున్నదని వీరిలో చాలా మంది ఏన్నో సంవత్సరాలుగా ఉద్యోగాల కోసం కష్టపడి చదువుకుంటూ, కోచింగ్‌లు తీసుకుంటూ, వారి కుటుంబాలపై ఆర్థిక భారం వేస్తూ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. డీఎస్సీలో ఉద్యోగాలు రాని ఈ లక్షలాది మంది యువతతో పాటు రాష్ట్రం లో నిరుద్యోగులు అందరికి వెంటనే నిరుద్యోగ భృతి చెల్లించాలని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని అయన పేర్కొన్నారు.

## దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దిన కేసీఆర్

**హైదరాబాద్ :** పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ అద్భుతమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. భారతదేశ చిత్రపటంలో తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని అంటున్న ముఖ్యమంత్రి ఏం చేస్తారో ప్రజలకు చెప్పాలి. మరి అద్భుతమైన సెక్రటేరియట్, అమరవీరుల స్థూపం, 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్ లను తొలగిస్తారా? లేకుంటే యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా రాష్ట్రాన్ని మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టును కూలుస్తారా? తెలంగాణ చరిత్ర ఉన్నంత వరకు కేసీఆర్ ఆనవాళ్ళు ఉంటాయి. కాయకష్టం చేసి రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయలేని, కనీసం గోనె సంచులు కూడా అందించలేని స్థితిలో అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు పండబెట్టి తొక్కే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

## హత్య కేసు... నలుగురు నిందితులు అరెస్ట్

**సికింద్రాబాద్ :** మల్కాజిగిరి కమిషనరేట్, మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన హత్య కేసును పోలీసులు 24గంటల్లోనే ఛేదించారు. ప్రధాన నిందితుడు పంగ సాయి అఖిల్ తో పాటు మొత్తం నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు బేగంపేట్ ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి తెలిపారు. మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ మృతుడు శ్రవణ్ కుమార్ తన తండ్రితో కలసి వేడుకలకు డెకరేషన్ పనులు నిర్వహించేవారు. వీరి ఇంటి ముందే ఉండే నిఖిల్ బీటెక్ రెండవ సంవత్సరంలోనే చెడు సహవాసం, దుర్వ్యసనాలకు అలవాటు పడి తన చదువుకు స్వస్తి పలికాడు. జులయిగా తిరుగుతూ గంజాయికి సైతం అలవాటు పడ్డాడు. శ్రవణ్ సోదరిని పలు మార్లు వేధింపులకు గురి చేశాడు. ఈ విషయం తెలుసుకొని శ్రవణ్ నిఖిల్ ను పలుమార్లు మందలించడం జరిగింది. ఆదివారం శ్రవణ్ తన కుటుంబ సభ్యులతో కలిసి తీర్థ యాత్రకు వెళ్లి రాత్రి ఇంటికి చేరుకున్నారు. అదే సమయంలో శ్రవణ్ సోదరిని మరొక్కసారి వేధించడం, దూషించడం చేయడంతో శ్రవణ్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు నిఖిల్ తో గొడవ పడ్డారు. అక్కడి నుండి నిఖిల్ వెళ్లిపోవడం జరిగిందన్నారు. 11.45గం. ల సమయంలో అక్కడికి వచ్చిన శ్రవణ్ విషయం తెలియడంతో నిఖిల్ ను మందలించడం అతడు ఉన్న చోటుకు వెళ్లాడు. అప్పటికే చేతిలో కత్తి పట్టుకొని తన స్నేహితులతో కలిసి వేచిఉన్న నిఖిల్ శ్రవణ్ పై విచక్షణారహితంగా దాడి చేసినట్లు తమ విచారణలో తేలిందన్నారు. 8కత్తి పోట్లతో తీవ్ర రక్తస్రావమైన శ్రవణ్ కుమార్ స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు హుటాహుటిన గాంధీ హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 5గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని చెప్పారు. శ్రవణ్ కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఇన్ స్పెక్టర్ వెంకటేష్ నోముల ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి 24 గంటల్లోనే కేసును ఛేదించినట్లు వెల్లడించారు. కాలనీలు, బస్తీలతో తమ పిల్లల కదలికలపై నిఘా ఉంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైన ఉన్నదని తెలిపారు. గ్రూపులుగా ఏర్పడి గంజాయి, మత్తు పానియాలకు అలవాటు తమ బంగారు భవిష్యత్ ను యువత నాశనం చెదుకుంటుందని అన్నారు. ఇటువంటి ఘటనలు, సందర్భాలు తమ దృష్టికి వచ్చిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లలో పిర్యాదు చేయాలని సూచించారు.

## డాలస్‌లో మహాత్మాగాంధీ స్మారక స్థలిని సందర్శించిన కోమటి జయరాం

**జాతిపితకు ఘన నివాళులు**

డాలస్: ఉత్తర అమెరికాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన కోమటి జయరాం... తొలిసారిగా అర్వింగ్ (డాలస్) లోని జాతిపిత మహాత్మా గాంధీ స్మారక స్థలిని సందర్శించారు. ఈ సందర్భంగా పూజ్య బాపూజీకి పుష్పాంజలి ఘటించారు. మహాత్మా గాంధీ మెమోరియల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర, గవర్నెన్స్ బోర్డు సభ్యులు అనంత్ మల్లవరపు... జయరాంకు స్వాగతం పలికి జ్ఞాపికతో సత్కరించారు. ప్రముఖ వ్యాపారవేత్త రామ్ గుళ్ళపల్లి, పలువురు ప్రవాస భారతీయులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ.. "పుష్కర కాలం పూర్తి చేసుకుంటున్న ఇక్కడి గాంధీజీ స్మారకస్థలి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా వివిధ పార్టీల రాజకీయ నాయకులు సందర్శించిన ఒక స్ఫూర్తి దాయకమైన యాత్రాస్థలంగా పేర్కొన్నారు. ప్రవాస భారతీయుల ఐక్యతకు ఈ మహాత్మా గాంధీ మెమోరియల్ ఒక నిలువెత్తు నిదర్శనమని, ఈ మహత్కార్యాన్ని సాకారం చెయ్యడంలో విశేష కృషి సల్పిన గాంధీ మెమోరియల్ ఛైర్మన్ డా. ప్రసాద్ తోటకూర, వారి కార్యవర్గ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజునే అమరవీరుల స్థూపాన్ని నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటు

**ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు**

తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలకు ప్రతీకగా నిలిచిన దుండిగల్ అమరవీరుల స్థూపాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం అత్యంత బాధాకరమని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వంటి అత్యంత పవిత్రమైన రోజున కూడా అమరవీరుల స్థూపాన్ని అధికారులు పట్టించుకోకపోవడంతో, ఉద్యమకారులతో కలిసి స్వయంగా స్థూపాన్ని నీటితో శుభ్రం చేసి అమరవీరులకు పుష్పాంజలి ఘటించినట్లు తెలిపారు.

# మోడల్ స్కూల్స్, కె జి బి వి, రెసిడెన్షియల్ స్కూల్లో సీట్లు పెంచాలి ఎఐయస్ ఎఫ్

**నంద్యాల:జూన్=02 ప్రజాజ్యోతి** మోడల్ స్కూల్స్, కేజీబీవీ పాఠశాలల్లో సీట్ల విషయంలో జరుగుతున్నటువంటి అవకతవకలపై జిల్లా కలెక్టర్ గారు స్పందించాలి. మోడల్ స్కూల్స్ కేజీబీవీ పాఠశాలల ఏర్పాటు లక్ష్యాన్ని వదిలేసి సీట్లు అమ్ముకుంటున్న ఎస్.ఓ లపై ప్రిన్సిపల్స్ పై చర్యలు తీసుకోవాలి. మోడల్ స్కూల్స్, కేజీబీవీ పాఠశాలలో పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా మారిన విద్యలి మోడల్ స్కూల్స్, కేజీబీవీ పాఠశాలల్లో సీట్ల విషయంలో జరుగుతున్న అవకతవకలపై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతాంలి. అధికార ప్రభుత్వ యంత్రాంగన్ని హెచ్చరించిన ఎఐఎస్ ఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి విద్యా సంవత్సరం సంబంధించి మోడల్ స్కూల్స్,మరియు కేజీబీవీ వీటితోపాటు రెసిడెన్షియల్ స్కూళ్లలో సీట్లు నంద్యాల జిల్లా వ్యాప్తంగా పెంచి విద్యార్థులు చదువుకునేందుకు అవకాశం కల్పించాలని, జిల్లా వ్యాప్తంగా మోడల్ స్కూల్స్ కేజీబీవీ పాఠశాలలో సీట్ల విషయంలో జరుగుతున్నటువంటి అవకతవకలపై చర్యలు తీసుకోవాలని సీట్లు అమ్ముకుంటున్నటువంటి ఎస్ఓ లు ప్రిన్సిపల్స్ పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ ఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. 2026-27 విద్యా సంవత్సరం సంబంధించి నంద్యాల జిల్లాలో ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు కేజీవీబీ స్కూల్స్ లలో, మోడల్ స్కూల్స్ లలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికి సీట్లు ఇవ్వకుండా రాజకీయ నాయకులు రేఫర్ చేసినటువంటి విద్యార్థులకు సీట్లు ఇవ్వడం జరుగుతుందని ఇలా చేయడం వల్ల అర్హత కలిగినటువంటి నిరుపేద విద్యార్థులు చదువులు చదువుకోవడానికి అవకాశాలు తక్కువ అవుతాయని వారు అన్నారు. ఇంకా కొన్ని కేజీబీవి పాఠశాలల్లో, మోడల్ స్కూల్ లలో ఎస్వోలు, ప్రిన్సిపాల్సు చేతివాటం చూపిస్తూ 30 నుంచి 50 వేలకు సీట్లను అమ్ముకుంటూ పేద విద్యార్థులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి విద్యను దూరం చేసే కుట్రలు చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కావున తక్షణమే నంద్యాల జిల్లా కలెక్టర్ గారు స్పందించి మోడల్ స్కూల్స్, కేజీబీవీ పాఠశాల సీట్ల విషయంలో జరుగుతున్నటువంటి విచారణ చేపట్టి అర్హులైనటువంటి పేద విద్యార్థులకు సీట్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.



# జనాభా తగ్గుదలపై ఆరా-గడువు పెంపు.....





విచారణ చేస్తున్న ఎంపీడీఓ.....

**చాగలమర్రి , జూన్ 02 (ప్రజాజ్యోతి న్యూస్) ;** ఇళ్ల గణనలో పునర్విచారణకు ఈ నెల ఏడో తేదీ వరకు గడువు పెంచారు. 2011 జనాభాతో సరిపోలిస్తే మండలం లోని కొన్ని గ్రామాల్లో జనాభా తగ్గింది. ఇది ఇళ్ల గణనపై ప్రభావం చూపుతోంది. ఇవన్నీ సరి చేయాల్సి రావడంతో ప్రభుత్వం ఇళ్ల గణన గడువును మరో వారం పెంచారు. ఈ నేపథ్యంలో చాగలమర్రి మండలంలోని చింతలచెరువు,పెద్దవంగలి గ్రామాల్లో 2011 జనగణన కంటే ఇప్పుడు జనాభా తగ్గింది. దీంతో ఆయా గ్రామాల్లో జనగణన ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ తాహీర్‌హుసేన్ మంగళవారం పరిశీలన చేపట్టారు.అందులో భాగంగా దీనికి వలసలు కారణమా, అసలు నమోదు చేయలేదా, అని ఆరా తీసారు. గ్రామాల్లో మళ్లీ ఇంటింటికీ వెళ్లి ర్యాండమ్‌గా వెరిఫికేషన్లు చేయాలని జనగణన సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లను ఆదేశించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో జనగణను పరిశీలించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యద ర్శులు చంద్రుడు, ప్రదీప్,విష్ణు,సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా, యువకుడు మృతి





**కూనవరం, జూన్ 02 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండలంలో మంగళవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కొండాయిగూడెం సమీపంలో సిమెంట్, ఇనుప సామగ్రితో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడటంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం, రేఖపల్లి గ్రామానికి చెందిన నవీన్ (25) తన కొత్త ఇంటి నిర్మాణం కోసం అవసరమైన సిమెంట్, ఇనుప సామగ్రి కొనుగోలు చేసేందుకు భద్రాచలం వెళ్లాడు. అక్కడి నుంచి ట్రాక్టర్‌లో నిర్మాణ సామగ్రితో తిరిగి రేఖపల్లికి వస్తుండగా కొండాయిగూడెం సమీపంలో వాహనం అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో నవీన్ తీవ్రంగా గాయపడి ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. ఇంటి నిర్మాణ పనుల కోసం వెళ్లిన యువకుడు మృతదేహంగా తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నవీన్ అకాల మరణంతో రేఖపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న కూనవరం పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు.
మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# పవన్ కళ్యాణ్ ఆశయాలతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న తుమ్మలపల్లి





డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మందికి అన్నదానం

**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 02:** జగ్గంపేట పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, సమాజంలోని నిరుపేదలకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సేవా స్ఫూర్తితో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికి భోజనం అందజేశారు. అనంతరం తుమ్మలపల్లి రమేష్ స్వయంగా భోజనం వడ్డించి ప్రజలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, గాది నాగరాజు, పులి ప్రసాద్, టాటా శ్రీను, డ్రిల్ మాస్టారు, కొలమూరు బుజ్జి, గోకేడ పండు జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని పరామర్శించిన మురళీ కృష్ణంరాజు



**కాకినాడ జిల్లా జూన్ 2(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** శంఖవరం మండలం శృంగవరం గ్రామానికి చెందిన యలమంచిలి సత్యవేణి,అలాగే ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన జువ్వల శ్రీను కుమార్తె జ్యోతి శ్రావణి ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో గాయపడి కాకినాడ సూర్య గ్లోబల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు ఆసుపత్రికి వెళ్లి ఇద్దరినీ పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.మెరుగైన వైద్యం అందించేందుకు డాక్టర్లతో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో నల్ల వెంకటేష్,జువ్వల రాజా తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి.......





**హోళగుంద, జూన్ 02, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల కేంద్రంలో గత మూడు రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతూ గుర్తుతెలియని అనాథ మృతి చెందారు. మంగళవారం మధ్యాహ్నం సాయిబన్న తాత దర్గా సమీపంలో కొన ఊపిరితో గత మూడు రోజులుగా గుర్తుతెలియని వ్యక్తి అనారోగ్యంతో,ఎండ తీవ్రతకు, సరైన ఆహారం, వైద్యం లేక అతని పరిస్థితి అత్యంత దయనీయంగా మారడంతో అక్కడి యువకులు మానవతా దృక్పథంతో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది సదరు వ్యక్తికి ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కోలుకోలేక గుర్తు తెలియని అనాథ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై దిలీప్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ కుమార్ మాట్లాడుతూ మృతి చెందిన వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే స్థానిక హోళగుంద పోలీస్ స్టేషన్ నందు సమాచారం అందించాలని అదేవిధంగా ఈ 9121101161 నెంబర్ కు సంప్రదించాలన్నారు.

## యథేచ్ఛగా అక్రమ గ్రావెల్ తవ్వకాలు: పట్టించుకోని అధికారులు



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం ప్రజా జ్యోతి** గొల్లప్రోలు మండలం చందుర్తి రెవెన్యూ పరిధిలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. దొడ్ల డైరీ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా కొందరు దళారులు భారీగా మట్టిని తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా రోజుకు పదుల సంఖ్యలో లారీలు, ట్రాక్టర్ల ద్వారా గ్రావెల్‌ను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు.గతంలో ఈ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ తవ్వకాలను రెవెన్యూ అధికారులు పట్టుకున్నప్పటికీ, కేవలం నామమాత్రపు చర్యలతో సరిపెట్టారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారుల ఉదాసీనత మరియు కఠినమైన చర్యలు లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని దళారులు మళ్లీ రెచ్చిపోతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇంత బహిరంగంగా పగలు, రాత్రి తేడా లేకుండా తవ్వకాలు సాగుతున్నా మైనింగ్, రెవెన్యూ ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఈ అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని, ప్రభుత్వ సంపదను దోచుకుంటున్న బాధ్యులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కంబాల శ్రీనివాసరావు సహకారంతో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్:: 02** విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గారి సహకారంతో, తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం, ఇర్లంకపల్లి, ఫజుల్లాబాద్ వెళ్లే రహదారిలోని ఉపాధి కూలీలకు. రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సిబ్బంది మంగళవారం ఉచితంగా మజ్జిగను పంపిణీ చేసారు. ప్రస్తుత ఎండలు విపరీతంగా మండుతున్న తరుణంలో ఉపాధి కూలీలకు దాహార్తి తీర్చడానికి కంబాల శ్రీనివాసరావు గారు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయన అదుబాటులో లేక పోవడంతో ఆయన తరుపున రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవ కేంద్రాల సిబ్బందికి యాప్ వినియోగంపై శిక్షణ



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** చేబ్రోలు లో ముందస్తు ఖరీఫ్ సీజన్ను పురస్కరించుకుని రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను సులభతరం చేసేందుకు పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు (ADA) పి. స్వాతి ఆధ్వర్యంలో మంగళవారం చేబ్రోలు రైతు సేవ కేంద్రం (RBK) లో ప్రత్యేక యాప్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ స్వాతి మాట్లాడుతూ, రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా, డీఏపీ (DAP) ఎరువుల పంపిణీ కార్డులను నిబంధనల ప్రకారం జారీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. యాప్ ద్వారా ఈ పంపిణీ ప్రక్రియను ఏ విధంగా నమోదు చేయాలో, సాంకేతిక ఇబ్బందులు లేకుండా ఎలా నిర్వహించాలో ఆమె సిబ్బందికి ప్రాక్టికల్ గా వివరించారు. ఎరువుల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (AO) కె.వి.వి. సత్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారులు (AEOs), గ్రామ వ్యవసాయ సహాయకులు (VAAs) మరియు గ్రామ ఉద్యాన సహాయకులు (VHAs) తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడుపై వైసిపి నాయకులు దాడి.



**ఎమ్మిగనూరు జూన్ 02 (ప్రజాజ్యోతి):** మండలం పరిధిలో ని ఎర్రకోట గ్రామంలో టిడిపి నాయకులు కురువ నాగేష్ పై వైసిపి నాయకులు దాడి చేశారని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడతు ఎర్రకోట గ్రామంలో మహానాడు కార్యక్రమంలో టిడిపి నాయకులు కురువ నాగేష్ చురుకుగా పనిచేయడం చూసి ఓర్వలేక మా ఊరిలో వైసిపి పార్టీ తప్ప ఇక ఏ పార్టీ ఉండరాదని ఉద్దేశపూర్వక దాడి చేశారని అన్నారు. నా తలకు బలంగా గాయపరిచి నను గాయపరిచారు. కడిమెట్ల గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు నా ఫర్టిలైజర్ షాపులో చొరబడి ఈ దాడి చేశారు.మా గ్రామం లో ఎదుగుదల చూసి ఓర్వలేక నా పై దాడి చేశారని బాధితులు కురువ నాగేష్ ఆరోపించారు. ఈ దాడికి పాల్పడిన వారిపై విచారించి పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి .........



**చాగలమర్రి , జూన్ 02 (ప్రజా జ్యోతి న్యూస్) ;** ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పధకం ద్వార పిల్లలకు రుచి కరమైన భోజనాన్ని అందిం చాలని ఎం ఈఓ లు శేషశయా నారెడ్డి, న్యామతుల్లాలు ఎండిఎం నిర్వాహకులను కోరారు. చాగ లమర్రి జడ్పీ బాలుర పాఠశాలలో మంగళవారం ఎండిఎం నిర్వహకులకు శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వ నిర్దేశిత మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లు జీవయ్య , విజయరాజు ట్రైనర్ కుమారి, సిఆర్పి వెంకట నారాయణ పాల్గొన్నారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు

**జూన్ 4 నుండి 12 వరకు వైఎస్సార్‌సీపీ నిరసనలు**



దాడిశెట్టి రాజాలి **కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, అబద్ధపు హామీలతో ప్రజలను వంచించి.. ఆంధ్రప్రదేశ్‌కు వెన్నుపోటు పొడిచి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్త నిరసనలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. కాకినాడ జిల్లా కేంద్ర కార్యాలయంలో జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ మంత్రి శ్రీ దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో మంగళవారం "వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్‌ను పార్టీ ముఖ్య నేతలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీ తోట నరసింహం, ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ శ్రీ ముద్రగడ గిరిబాబు, టాస్క్ ఫోర్స్ సభ్యులు శ్రీ ఓమ్మి రఘురాం, తోట రాంజీతో పాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.కూటమి మోసాలపై ప్రజాక్షేత్రంలో పోరాటంఈ సందర్భంగా దాడిశెట్టి రాజా, తోట నరసింహం మాట్లాడుతూ.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ద్వయం మోసపూరిత పాలనతో ప్రజలను నట్టేట ముంచిందని ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన అమలుకాని మేనిఫెస్టో హామీలను నిరసిస్తూ జూన్ 4 నుండి జూన్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు ప్రకటించారు.నిరసనల షెడ్యూల్ వివరాలు:జూన్ 4 (మండల కేంద్రాల్లో): అన్ని మండల ప్రధాన కూడళ్లలో టీడీపీ మేనిఫెస్టో ప్రతులు, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంతకాలు చేసిన బాండ్లు, అబద్ధపు పత్రికా ప్రకటనల కాపీలను దహనం చేస్తారు.జూన్ 8, 9 (నియోజకవర్గ కేంద్రాల్లో): కూటమి ప్రభుత్వ వైఫల్యాలు, మోసాలపై "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో టౌన్ హాల్ సదస్సులు నిర్వహిస్తారు.జూన్ 12 (రాష్ట్రవ్యాప్తంగా): చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనకు వ్యతిరేకంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో భారీ బహిరంగ ర్యాలీలు చేపడతారు.ఈ నిరసన కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు.

# కాలుష్యం కోరల్లో గొల్లప్రోలు నిబంధనలు పాటించని

## మిల్లులు రోగాల బారిన పడుతున్న ప్రజలు





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా గొల్లప్రోలులో మాత్రం రోజురోజుకు గాలి ద్వారా కాలుష్యం పెరిగిపోతోంది.మిల్లుల నుండి వచ్చే వ్యర్థాలు,నల్లని దూళి గాలిలో కలిసిపోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.గొల్లప్రోలు పట్టణ పరిధిలో సుమారు 100కు పైగా రైస్ మిల్లులు, వేరుశనగ, కారం మిల్లులు ఉన్నాయి. వీటిలో కొన్ని నిబంధనలు పాటించకపోవడంతో గాలిలో వ్యర్థాలు కలిసిపోయి సమీప ప్రాంతాల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. పర్యావరణం పలుషితమై ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మిల్లులకు అధికారులు ఇబ్బడి ముబ్బడిగా లైసెన్సులు మంజూరు చేయడంతో గొల్లప్రోలు చుట్టూ మిల్లులను ఏర్పాటు చేశారు.కొన్ని మిల్లులు అయితే లైసెన్సు లేకుండా అనధికారికంగా తిప్పుతున్నట్లు తెలియ వచ్చింది.ఈ మిల్లులు. దాదాపు అన్ని ప్రాంతాలకు విస్తరించి ఉండటంతో పట్టణ పట్టణ పరిధిలో ప్రజలు కాలుష్యం బారిన పడుతున్నారు. ప్రధానంగా రైస్ మిల్లు బ్రాయిలర్ల నుండి కాలిన ఊక,ధూళి గాల్లో కలిసిపోతుండడంతో వ్యర్థాలతో కూడిన ఈ గాలి సమీప ప్రాంతాలకు వ్యాపించడంతో పలువురు శ్వాస కోస వ్యాధులకు గురవుతున్నారు.కొంతమందికి గొంతు క్యాన్సర్ వంటి ప్రమాదకర మైన వ్యాధులు కూడా సోకుతున్నట్లు స్థానికులు తెలిపారు. కొన్ని మిల్లులో నిబంధనలో పాటించకుండా దూలిని బయటకు వదిలి వేయడంతో రహదారిపై వెళ్లే వాహనదారుల కలలో దుమ్ము పడి ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణం చుట్టూ ఆనుకొని ఉన్న మిల్లుల నుండి వస్తున్న దుమ్ము,,నల్లటి దూళి నివాస గృహాలు,పంట పొలాల్లో పడుతుండడంతో ప్రజలు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మిల్లులలో సరేనా భద్రతా చర్యలు చేపట్టకపోవడం వల్లే గాలి కలుషితం అవుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక గాంధీనగర్ ప్రాంతంలో అయితే ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉండడంతో అక్కడి ప్రజలు రైస్ మిల్లుల నిర్వహణపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిత్యం మిల్లుల నుండి వచ్చే కాలుష్యంపై గతంలో నగర పంచాయతీ కమిషనర్ కు, పరిశ్రమల శాఖ అధికారులకు గతంలో ఫిర్యాదు చేశారు.అయినా సంబంధిత అధికారులు మిల్లులను తనిఖీ చేయడం గానీ కాలుష్యం నివారణకు చర్యలు చేపట్టడం గాని చేయలేదు.అధికారులు పట్టించుకో కపోవడంతో ఆయా మిల్లుల యజమానులు డబ్బే పరమా వధిగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నివాస గృహాలకు సమీపంలో ఉన్న మిల్లులను ఇతర ప్రదేశాలకు తరలించాలని నిబంధనలు పాటించని మిల్లుల నుండి వ్యర్థాలు గాలిలో కలవకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# కౌతాళంలో ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తిక్క రెడ్డి జన్మదిన వేడుకలు



**కౌతాళం,జూన్ 02 (ప్రజా జ్యోతి)** అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం మండల కేంద్రమైన కౌతాళంలో ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థాన మాజీ టెస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్నప్ప స్వగృహ ఆవరణంలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తిక్క రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు, కార్యకర్తల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి,తిక్క రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయన నిండు నూరేళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, కాశీ విశ్వనాథ్, రమేష్ గౌడ్, కురుగోడప్ప, ఉరుకుంద రవి,ఎరిగేరి మాజీ సర్పంచ్ శేఖర్,ఎరిగేరి గిడ్డయ్య,రహిమాన్, చిరంజీవి, మంజునాథ,సోమన్న, పంపన్న,భీమయ్య, పుగ్గి నాగప్ప,జాఫర్ మరియు తిక్కారెడ్డి అభిమానులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి




**బుట్టాయగూడెం జూన్02(ప్రజాజ్యోతి):** రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని పోలవరం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ జారం చాందిని అన్నారు.మంగళవారం మండలంలోని లక్ష్మడుగూడెం రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు రాయితీ పై పచ్చిరొట్ట విత్తనాలు ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పి బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పచ్చిరొట్ట విత్తనాలలో జనుము,జీలుగ,పిల్లిపెసర 50% ,90% రాయితీ పై రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు.మండలంలోని ప్రస్తుతం 9 రైతు సేవా కేంద్రాల్లో జనుము 62 క్వింటాలు, జీలుగ 29 క్వింటాలు,పిల్లిపెసర 23.16 క్వింటాలు లో అందుబాటులో ఉన్నాయన్నారు..రైతులు వీటిని వ్యవసాయ భూములో సాగు చేసి కలియ దున్నడం ద్వారా భూమి సారవంతమై అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. ఇలా చేయడం వల్ల నత్రజని సమృద్ధిగా మొక్కకు అందుతుందని దీనివల్ల రసాయనిక ఎరువుల వాడకం తగ్గుతుందని అన్నారు.ఎఎంసి డైరెక్టర్ చాందిని మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి పాటు పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలపాటి దుర్గారావు,విఎఎలు హేమంత్, ఉదయభాను, రైతులు జిశేషు,పి వసంత రావు,ఎన్ దుర్గారావు,కె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ రంగంలో పిఆర్‌సి సంప్రదింపుల కమిటీని వెంటనే నియమించాలి

**కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (ప్రజా జ్యోతి)** మంగళవారం నాడు ఏపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటి ఆధ్వర్యంలో విద్యుత్ కార్మిక సంఘాల సమావేశం విజయవాడ ఎం.బి.వి.కె, భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ పి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్ యాజమాన్యం విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలు అమలుచేస్తూ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని ఆ విధానాలను మానుకోవాలని చెప్పారు. ప్రదాన కార్యదర్శి వి.సుబ్బిరెడ్డి మాట్లాడుతూ పిఆర్‌సి సంప్రదింపుల కమిటీని వెంటనే నియమించాలని, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని, డిమాండ్‌చేశారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి . నాయబ్ రసూల్, శివ శంకర్ గారు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారాలు వేస్తున్నారని, ఉద్యోగుల కార్మికులకు ఇవ్వాల్సిన డిఎ బకాయిలు, ఎరియర్స్, ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అదే విధంగా సంస్థ నష్టాలకు అధికరేటుపెట్టి ప్రైవేట్ కంపెనీల వద్ద విద్యుత్ కొనుగోలు చేయటమే కారణమని, పిపిఎ లను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సుమన్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తెలంగాణా తరహాలో సంస్థలో విలీనం చేసి 48 వేలు వేతనం ఇవ్వాలని, వారిని రెగ్యులర్ చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.. 3045 యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఎన్. బసవేశ్వరరావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చిన కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయమే చేస్తుందని, రెగ్యులర్ సంఘాలు వారి సమస్యలపై మాట్లాడుకోవడం మినహాయిస్తే మా గురించి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



ఓడయమ్ యూనియన్ నాయకులు రమేష్, రాజులు మాట్లాడుతూ నిరంతరం ప్రమాదకరమైన పరిస్థితుల్లో పనిచేస్తున్న మాకు 50 % రిస్క్ అలవెన్స్‌లు మరియు పెట్రోల్ అలవెన్స్ ఇవ్వాలని, గ్రాట్యూటీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. జెఎల్ ఎం గ్రేడ్ ॥ రాష్ట్ర నాయకులు పెంచల ప్రసాద్, ప్రసన్న కుమార్ మాట్లాడుతూ విద్యుత్ యాజమాన్యం జె.ఎల్. యమ్ లకు ఆఫ్‌ూజుదీ సర్వీసు రూల్స్ వర్తింపచేసి సంస్థలో ఏ.ఎల్. యమ్ లుగా ప్రమోషన్ కల్పించాలని కోరారు. స్టోర్ హమాలీస్ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆరోగ్యదాస్ గారు మాట్లాడుతూ స్టోర్ హమాలీలకు పనిచేస్తున్న వారికే పని ఇవ్వాలని, ఓపెన్ టెండర్ల విధానం రద్దు చేయాలని, ఇఎసఐ, పిఎఫ్ అన్ని జిల్లాల్లో కట్టేటట్లుగా పై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల నాయకులు వి.గంగయ్య మాట్లాడుతూ ఏపి జెన్కో జనరేటింగ్ స్టేషన్స్‌లో వివిధ కాంట్రాక్టర్ల కంపెనీల్లో పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ మెయిన్‌టినెన్స్ పనుల్లో నియమించాలని, పీసురేటు కార్మికులను మ్యాన్ పవర్ కిందకు మార్చాలని, ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు పెంచడమే కాక ఎక్కడ పనిచేస్తున్నవారిని అక్కడే నియమించాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ముజఫర్ అహమ్మద్, ఎం.మోహనరావు, డి.వెంకటేశ్వర్లు, అనీల్ కుమార్, జి.నాగరాజు, మహేష్, సత్యారావు, ఎం. శ్రీనివాసరావు, సురేష్, చంద్రశేఖర్, హాజంతయ్య, యాసిన్, శేఖర్,భాస్కర్,శివ,రాము తదితరులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. జూన్, జూలై నెలల్లో ఎస్.ఇ, కలెక్టర్ ఆఫీసుల వద్ద ధర్నాలు చేసి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయం చేశారు.

# పంచాయతీ కార్మికుల మూడు నెలల బకాయి జీతాలు వెంటనే విడుదల చేయాలి





**--స్వర్ణ గ్రామ పంచాయతీ ఆన్లైన్ సైట్ లో పి.ఎఫ్, ఈ.ఎస్ఐ అమలు అయ్యే విధంగా మార్పులు చేయాలి.**

**వలసపాకల ఈవో సత్యనారాయణకు సిఐటియు వినతి**

**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** కాకినాడ రూరల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్మికుల జీతాలు ఆన్లైన్ చేయడం కోసం స్వర్ణ గ్రామపంచాయతీ ఆన్లైన్ సైట్ ను ఏర్పాటు చేశారు. దానిలో భాగంగా కార్మికులకు అమలయ్యే పిఎఫ్, ఈఎస్ఐ కోసం ప్రత్యేక ఆప్షను ఇవ్వకపోవడం వల్ల కార్మికుల జీతాలు మూడు నెలలుగా (మార్చి, ఏప్రిల్, మే) బకాయి ఉన్నాయి. బకాయి జీతాలను వెంటనే విడుదల చేయాలని పి.ఎఫ్, ఈ.ఎస్ఐ అమలు చేయాలని కోరుతూ వలసపాకల ఈవో సత్యనారాయణకు పంచాయతీ కార్మికులు, సిఐటియు నాయకత్వం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు కాకినాడ రూరల్ మండల కార్యదర్శి తొట్టిపూడి రాజా, పంచాయతీ వర్కర్స్ ఠ ఎంప్లాయిస్ యూనియన్ రూరల్ కార్యదర్శి చింతపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల గ్రామస్థాయిలో పంచాయతీ కార్మికులు మూడు నెలల జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. పంచాయతీ కార్మికులు జీతాలే తక్కువైతే మరీ మూడు నెలలుగా ఇవ్వకపోవడం దారుణం అన్నారు. పంచాయతీ కార్మికులు ఏళ్ల తరబడి పనిచేసిన ప్రతి సంవత్సరం టెండర్ విధానం అమలు చేయడం వల్ల కార్మికుల జీతాలు పెరగడం లేదన్నారు. జీవిత కాలం పనిచేసిన కార్మికులు పర్మనెంట్ అవ్వడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే పంచాయతీ కార్మికులందరికీ ప్రతి నెల ఒకటో తేదీన జీతం వేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులందరికీ పి.ఎఫ్, ఈ.ఎస్ఐ కచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో జనాభా పెరిగిన నేటికీ కొత్త సిబ్బందిని నియమించకపోవడంతో ఉన్న కార్మికుల మీద తీవ్రమైన పని భారం పడుతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్వర్ణ గ్రామపంచాయతీ ఆన్లైన్ సైట్ ను మార్పులు చేసి కార్మికులు జీతాలు ఇచ్చే విధంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కరించకపోతే కార్మికులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో వలసపాకల పంచాయతీ వర్కర్స్ గంగరాజు, గణపతి, గణేష్, శ్రీను, బుల్లి రాజు, వీరబాబు, దుర్గ, నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలు నమ్మకండి

**ఎలాంటి విభేదాలు లేవు**

**తెలుగుదేశం పార్టీ ఒక పెద్ద కుటుంబం**

**హాలహర్వి ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 2** హాలహర్వి మండలం తెలుగుదేశం పార్టీ లో అంతర్గత విభేదాలు, స్థానిక నాయకుల మధ్య ఆధిపత్య పోరు క్యాడర్‌లో అసంతృప్తి వంటి సమస్యలు జరిగాయంటూ వస్తూన్న ప్రచారాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.హాలహర్వి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరులు సమావేశంలో నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఒక పెద్ద కుటుంబం లాంటిదని, పార్టీలో అందరూ ఐక్యమత్యంతో కలుసుకుంటూ ఎలాంటి గొడవలు ,విభేదాలు అంతర్గత విభేదాలు లేవని స్పష్టం చేశారు. ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వైకుంఠం జ్యోతి నాయకత్వంతో పార్టీ బలోపేతం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తూ కార్యకర్తల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చిత్రీకరిస్తే చట్టపరంగా న్యాయ స్థానంలో దోషులుగా నిర్ధారించబడతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అసుండి శ్రీధర్, క్లస్టర్ ఇన్చార్జి ప్రహ్లాద రెడ్డి, మాజీ మండల కన్వీనర్ బేవినహాల్ సుధాకర్, మల్లన్న, దిబ్బలింగ, నాగరాజు తదితర హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



## జిన్నూరు లైబ్రరీలో విద్యార్థులకు నీతి కథల పోటీలు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 2.** జిన్నూరు శాఖాగ్రంథాలయం లో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం విద్యార్థిని విద్యార్థులచే బొమ్మరిల్లు, బాలమిత్ర, చందమామ పుస్తకాలలో నీతి కథలు చదివించారు. అనంతరం రిసోర్స్ పర్సన్ బందారు వెంకట రమణ విద్యార్థులకు నీతికథల పోటీలు నిర్వహించారు. విద్యార్థి కె అమన్ సాయి వర్మ విద్యార్థులకు కంప్యూటర్ బేసిక్స్ నేర్పించారు.. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెన్మెత్స సూర్యనారాయణ రాజు ఉపాధ్యక్షులు బూడి కృష్ణ కార్యదర్శి తాళాబత్తుల వెంకటేశ్వరరావు ,రిసోర్స్ పర్సన్ కాటం భారతి, గ్రందాలయ పాలకురాలు బత్తుల జోగారత్నం పాల్గొన్నారు.

## ఆర్‌పై టీవీ సంస్థలో కీలక పదోన్నతులు



**గడికోట రెడ్డయ్యకు మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు.**

**కడప ప్రజాజ్యోతి జూన్ 02** ఆర్‌పై టీవీ సంస్థలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. సంస్థ అభివృద్ధికి విశేష కృషి చేసిన గడికోట రెడ్డయ్యను మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ)గా నియమిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది.మండల స్థాయి రిపోర్టర్‌గా తన జర్నలిస్టు ప్రస్థానాన్ని ప్రారంభించిన గడికోట రెడ్డయ్య, అనంతరం జిల్లా స్థాయిలో సమర్థవంతంగా సేవలందిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడ్డారు. ఆయన సేవలను గుర్తించిన యాజమాన్యం తాజాగా మేనేజింగ్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పించింది.ఈ సందర్భంగా ఆర్‌పై టీవీ సీఈఓ కోటేశ్వరరావు మాట్లాడుతూ, సంస్థ కోసం అంకితభావంతో కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు, ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. గడికోట రెడ్డయ్య నియామకం అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. సంస్థ మరింత అభివృద్ధి సాధించే దిశగా కొత్త బాధ్యతల్లో రెడ్డయ్య సమర్థవంతంగా పనిచేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గడికోట రెడ్డయ్యకు సహచరులు, మీడియా ప్రతినిధులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## కంబదూరు మండలానికి 2700 క్వింటాల విత్తన వేరుసెనగ కేటాయించిన ప్రభుత్వం



**కంబదూరు జూన్ 2:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలానికి 2026 వ సంవత్సర ఖరీఫ్ సీజన్ కు కె-6 రకం 2500 క్వింటాల్, టి సి జిఎస్ -1694 రకం విత్తన వేరుశెనగ కాయలు 200 క్వింటాళ్ళు, వెరసి 2700 క్వింటాల విత్తనాన్ని ప్రభుత్వం కేటాయించిందని స్థానిక ఏవో మహేష్ మంగళవారం మీడియాకు తెలిపారు.మార్కెట్ లో వేరుశెనగ కాయల ధర 10 వేల 200 రూపాయలు ఉండగా, 40 శాతం సబ్సిడీ తో క్వింటాళ్ల కు 6120 రూపాయల కే ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఆయన అన్నారు.అర్ధ ఎకరా లోగా ఉన్న రైతులకు 1 బస్తా, ఎకరా లోపు ఉన్న వారికి 2 బస్తాలు, ఎకరా పైబడి ఉన్న రైతులకు 3 బస్తాల చొప్పున అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.1 బస్తాకు 1836 రూపాయలు, 2 బస్తాలకు 3672 రూపాయలు ,3 బస్తాలకు 5508 రూపాయల చొప్పున రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు.ముందుగా మండల వ్యాప్తంగా ఉన్న 16 గ్రామ సచివాలయాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన మండల రైతులను కోరారు.

## డీఎస్పీగా పదోన్నతి పొందిన చంద్ర భాస్కర్ రెడ్డికి టీడీపీ యువనాయకుల అభినందనలు



మైలవరం మండలం నక్కవానిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ యువనాయకుడు సునీల్ కుమార్ రెడ్డి, తలంచిపట్నం గ్రామానికి చెందిన టీడీపీ యువనాయకుడు సాయి ప్రతాప్ కలిసి ఇటీవల డీఎస్పీగా పదోన్నతి పొందిన చంద్ర భాస్కర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ, పోలీసు శాఖలో చంద్ర భాస్కర్ రెడ్డి నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వర్తిస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని అన్నారు. డీఎస్పీగా పదోన్నతి పొందడం ఆయన కృషి, సేవలకు లభించిన గుర్తింపని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. చంద్ర భాస్కర్ రెడ్డి వారి శుభాకాంక్షలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని చంద్ర భాస్కర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గొంతు నొప్పితో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం చేసిన వసుధ ఫౌండేషన్ అధినేత బి.నకేష్ రెడ్డి



**కౌతాళం,జూన్ 02 ప్రజా జ్యోతి** గొంతు నొప్పితో బాధపడుతున్న వ్యక్తికి వసుధ ఫౌండేషన్ ద్వారా నేరుగా ఆర్థిక సహాయం మంగళవారం రోజున గత కొన్ని నెలలు క్రిందట నుండి గొంతు నొప్పి మరియు అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి. కే.ఎల్లమ్మకు పేదరికంలో ఉండి తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వసుధ ఫౌండేషన్ అధినేత బి.నకేష్ రెడ్డి ఆధ్వర్యంలో 7000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ సహాయం చేసినందుకుగాను నకేష్ రెడ్డికి అలాగే వసుధ ఫౌండేషన్ కు ఇలాంటి ఆపదలో ఉన్న మాకు పెద్ద మనసుతో ఆర్థిక సహాయం చేసినందుకు గాను పులి నరసింహ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.


## పెద్దనాపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి



**కాకినాడ జిల్లా జూన్ 02(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలంలోని పెద్దనాపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు, ఏలేశ్వరం మండల ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి పాల్గొన్నారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా పథకం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు సుంకర సత్తిబాబు, సచివాలయ సిబ్బంది,గ్రామ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉరుకుంద మాజీ ఎంపిటిసి కురుగోడు ఆధ్వర్యంలో ఘనంగా తిక్కరెడ్డి జన్మదిన వేడుకలు




**కౌతాళం, జూన్ 02 (ప్రజా జ్యోతి)** కౌతాళం మండల పరిధిలోని ఉరుకుంద గ్రామంలో మంగళవారం రోజున ఉరుకుంద మాజీ ఎంపిటిసి కురుగోడు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తిక్కరెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు, కార్యకర్తల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి,తిక్కరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసం తోషాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు తిక్కారెడ్డి అభిమానులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నెలలుగా నీటి కోసం నానా తంటాలు
# గండికొత్తగూడెం కొండరెడ్ల ఆవేదన

### తాగునీటి సమస్య వెంటనే పరిష్కరించాలి.. లేదంటే
### ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా: తెలం తమ్మయ్య హెచ్చరిక

**కూనవరం, జూన్ 2: ప్రజా జ్యోతి** మండలంలోని పెద్దార్కూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల గండికొత్తగూడెం గ్రామంలో కొండరెడ్లకు నెలలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు తెలం తమ్మయ్య ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన, ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. గ్రామంలో హౌసింగ్ కాలనీ పైప్‌లైన్ పనుల కోసం సిమెంట్ లారీలు రాకపోకలు సాగించిన సమయంలో జల్ జీవన్ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ బోరు నీటి పైప్‌లైన్ దెబ్బతిని లీకేజీ ఏర్పడిందని తెలిపారు. అప్పటి నుంచి గండికొత్తగూడెం గ్రామంలోని కొండరెడ్లకు తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందన్నారు. ఈ సమస్యను గ్రామసభలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా ప్రత్యేక అధికారిణికి వినతిపత్రం కూడా సమర్పించామని పేర్కొన్నారు. అయినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. తాగునీటి సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు సమీప వాగులు, చెలమల నుంచి నీటిని



తెచ్చుకుని వినియోగించుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కలుషిత నీటిని తాగడం వల్ల గ్రామంలో జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి దెబ్బతిన్న పైప్‌లైన్‌ను కాంట్రాక్టర్‌తో మరమ్మతులు చేయించి గండికొత్తగూడెం కొండరెడ్లకు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలం తమ్మయ్య హెచ్చరించారు.

# బ్రహ్మంగారిమఠంలోని శిథిలావస్థలో చరిత్రగల బాలయోగి గురుకుల పాఠశాల

క్రీస్తు శేషులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జ్ఞాపకార్థం నేడు శిథిలావస్థలో..

కోట్లాది రూపాయలు భవనాలు శిథిలావస్థకు చేరుతున్న వైనం





**బ్రహ్మంగారిమఠం - ప్రజా జ్యోతి మే 2** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు బ్రహ్మంగారిమఠం ప్రాంతంపై ఎంతో అభిమానం గలవారు. కడప జిల్లాలోని బ్రహ్మంగారిమఠం మండలంలో మొట్టమొదటిసారిగా 1988వ సంవత్సరంలో బాల యోగి గురుకుల పాఠశాలలో దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో బ్రహ్మంగారిమఠంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ గురుకుల పాఠశాలను చూడగానే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గుర్తుకొస్తారు. అటువంటి గురుకుల పాఠశాల నేడు శిథిలావస్థకు చేరుతుంది.ఇక్కడ ఉన్న గురుకుల పాఠశాలను తోట్లపల్లి లో నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు తరలించడంతో నేడు మఠం లో ఉన్న గురుకుల పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుతున్నాయి. ఎంతోమంది ఈ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించిన వారు వివిధ ప్రభుత్వ రంగాలలో ఉద్యోగాలు కూడా చేస్తున్నారు. అలాంటి పేరు గల గురుకుల పాఠశాలలో ఇంకా అభివృద్ధి చేయకుండా మరొక చోటికి మార్చడంపై పూర్వపు విద్యార్థుల సైతం బాధలను వ్యక్త పరుస్తున్నారు.కనీసం ప్రారంభం కూడా చేయని భవనాలను నిరుపయోగంగా వదిలేశారు. వీటి పైన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఈ ప్రాంతంలో ప్రభుత్వ ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజ్, ఐటిఐ కాలేజీలను అయినా ఏర్పాటు చేసి కొనసాగించాలని ప్రజలు కోరుకుంటున్నారు. స్వర్గీయ శ్రీ మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు 1981 ప్రాంతంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి జీవిత చరిత్ర ఆధారంగా సినిమా షూటింగ్ సమయంలో ఈ ప్రాంతంలోనే చాలా రోజులు నివాసం ఉండి ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితుడుగా ఉన్నారు. అనంతరం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలలోనే ముఖ్యమంత్రి పీఠం అధిరోహించారు. ఈ ప్రాంత ప్రజలకు మంచి చేయాలని దృఢ సంకల్పంతో 1983 వ సంవత్సరంలో ముఖ్యమంత్రి కావడం జరిగినది. ముఖ్యమంత్రి స్థాయిలో బ్రహ్మ సాగర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 1985 వ సంవత్సరంలో బాలయోగి గురుకుల పాఠశాల ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టారు. 1988వ సంవత్సరంలో బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో బాలయోగి గురుకుల పాఠశాలను ప్రారంభించడం జరిగినది. ఎంతో చరిత్ర గల గురుకుల పాఠశాల నేడు శిథిలావస్థకు చేరడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నందమూరి తారక రామారావు గారి జ్ఞాపకంగా గురుకుల పాఠశాల అభివృద్ధి వైపు నడిపించాలని ఎందరో ఆ పాఠశాలలో చదివిన విద్యార్థులు మరియు ప్రజలు కోరుకుంటున్నారు.

# జాంబవంతుని దేవాయంలో మంగళవారం సందర్భంగా భజన కార్యక్రమం





**చాగలమర్రి , జూన్ 02 (ప్రజాజ్యోతి న్యూస్) ;** మండల కేంద్రమైన చాగలమర్రిలో పాత బస్టాండ్ సమీపంలో జాంబవంతుని దేవాలయంలో సమరసత సేవా ఫౌండేషన్ మహిళా కన్వీనర్ యల్లంపల్లె లక్ష్మీదేవి ఆధ్వర్యములో ప్రతి మంగళవారం భజన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రధాన పూజారి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో జాంబవంతునికి విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడ్డు వేణుగోపాల్ రెడ్డి , కమిటీ సభ్యులు , సుంకు వెంకటలక్ష్మి , కె.కాశినాథ్ , భవ్య యశస్విని , బోధనం లక్ష్మీదేవి , కత్తరపల్లె సుగుణ ,మొక్కలూరు రమ్మంజనమ్మ , మొక్కలూరు నాగేశ్వరి, రాజేశ్వరి , ఉల్లి అమ్మణ్ణి , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

# పేదల స్థలాలపై కన్నేస్తే సహించం దవులూరి దొరబాబు

--రామేశ్వరం మెట్ట ఇళ్ల స్థలాల పరిరక్షణకు భారీ నిరసన

--ఆర్డీవో కార్యాలయం వద్ద వైసీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన

--పేదలకు అన్యాయం జరిగితే ఉద్యమం మరింత తీవ్రం



**కాకినాడ జిల్లా జూన్ 02(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పెద్దాపురం మండలంలోని 11 గ్రామాలకు చెందిన పేదలకు గతంలో వైసీపీ ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలను కార్పొరేట్ సంస్థలు, కాలుష్య పరిశ్రమలకు కేటాయించే ప్రయత్నాలను నిరసిస్తూ పెద్దాపురం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి హయాంలో రామేశ్వరం మెట్ట ప్రాంతంలో పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా ఇతర అవసరాలకు వినియోగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని నిరసనకారులు ఆరోపించారు.మండుటెండను సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు,మహిళలు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడంతో ఆర్డీవో కార్యాలయ ప్రాంగణం జనసంద్రంగా మారింది.నిరసన అనంతరం ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందజేసిన దొరబాబు,పేదల హక్కులను కాపాడాలని కోరారు.దీనిపై స్పందించిన ఆర్డీవో,తాను ఇటీవలే బాధ్యతలు స్వీకరించినందున సమస్యను పూర్తిగా పరిశీలించేందుకు నాలుగు రోజుల సమయం ఇవ్వాలని కోరుతూ దవులూరి దొరబాబు సమక్షంలోనే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఆర్డీవో హామీ నేపథ్యంలో తాత్కాలికంగా నిరసనను విరమిస్తున్నట్లు దొరబాబు ప్రకటించారు.అయితే నాలుగు రోజుల తర్వాత కూడా పేదలకు న్యాయం జరగకపోతే మరింత భారీ స్థాయిలో ఉద్యమాన్ని చేపట్టి ప్రజల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేస్తామని దవులూరి దొరబాబు హెచ్చరించారు.

# బాధిత కుటుంబాలకు భరోసాగా వైసీపీ నేత మురళీ కృష్ణంరాజు

--ఒమ్మంగి,ధర్మవరం గ్రామాల్లో పరామర్శలు

--ఆర్థిక సాయం అందించి అండగా ఉంటానని హామీ



**కాకినాడ జిల్లా జూన్ 02(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకుడు,నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు సోమవారం ప్రత్తిపాడు మండలంలోని ఒమ్మంగి,ధర్మవరం గ్రామాల్లో పర్యటించి ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి,మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఒమ్మంగి గ్రామంలో ఇటీవల అకాల మరణం చెందిన ఓరుగంటి సత్యనారాయణ (దొర) కుటుంబ సభ్యులను పరామర్శించిన మురళీకృష్ణంరాజు వారికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.కుటుంబానికి ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన అర్జంపూడి చంటిబ్బాయి భార్య వరాలమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అలాగే ధర్మవరం గ్రామంలో సర్పంచ్ బెంతుకుర్తి సుశీల భర్త,వైఎస్సార్సీపీ నేత బెంతుకుర్తి అబ్బాయి మృతి పట్ల సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.బాధిత కుటుంబాలు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ పార్టీ తరపున అండదండలు ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు గంటా గంగబాబు,ముమ్మిడి వీరబాబు,తోలేటి శేఖర్,గంటా లచ్చబాబు (బుజ్జి), సుంకర తమ్మారావు,గంటా చిట్టిబాబు,నార్లంక వెంకన్నబాబు,దారా నూకరాజు,మిత్తన వీరబాబు,సుంకర రాంబాబు, అర్జంపూడి రాంబాబు,వారా బాలరాజు,కోలా తాతబాబు, జువ్వల దొరబాబు,దాడి పుత్తయ్య,రాపా అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# సివితాండ, కు ఎర్రబస్సు కల నెరవేరేనా














**ఎర్ర బస్సు రాక కోసం సివి తండా (చెవిటివంక) తాండ వాసులు ఎదురుచూపులు**

**మూడు కిలోమీటర్లు నడిస్తేనే బస్సు సౌకర్యం**

**ఎమ్మెల్యే సురేంద్రబాబు పై సుగాలీల కోటి ఆశలు**

**కంబదూరు, జూన్ 2: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా కంబదూరు మండల పరిధిలోని సీవీ తాండ, (చెవిటివంక) తాండలకు ఇప్పటికీ ఆర్టీసీ బస్సు సౌకర్యం అందుబాటులోకి రాకపోవడం గిరిజనుల దుస్థితికి నిదర్శనంగా నిలుస్తోంది. బస్సు సౌకర్యం లేక తాండ వాసులు విద్య, వైద్యం, నిత్యావసరాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రం, అనంతపురం పట్టణానికి వెళ్లాలంటే కాలి నడకన నుతిమడుగు వరకు ప్రయాణించి ప్రధాన రహదారికి చేరుకోవాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యం, విద్య కోసం పడరాని పాట్లు అనారోగ్యానికి గురైన వారు వైద్యం కోసం వెళ్లాలన్నా, విద్యార్థులు చదువుల కోసం బయటకు వెళ్లాలన్నా తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారు. గతంలో సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా ఉన్నాయని గిరిజనులు చెబుతున్నారు. అత్యవసర సమయాల్లో వాహనాలు అందుబాటులో లేకపోవడంతో సమస్యలు మరింత తీవ్రంగా మారుతున్నాయని పేర్కొంటున్నారు.

**“ఎర్రబస్సు ఎక్కడం మా కల”**

సీవీ తాండకు చెందిన మల్ల నాయక్ మాట్లాడుతూ, “మా చిన్ననాటి నుంచి ఇప్పటి వరకు మా తాండలోకి ఒక్కసారి కూడా ఎర్రబస్సు రాలేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా మా తాండకు బస్సు రాకపోవడం బాధాకరం. జీవితంలో ఒక్కసారైనా మా తాండలో బస్సు ఎక్కాలన్న కోరిక ఎప్పుడు నెరవేరుతుందో తెలియడం లేదు” అని ఆవేదన వ్యక్తం చేశారు. సుబ్బరాయుడు నాయక్ మాట్లాడుతూ, “ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు. కానీ మా సమస్య మాత్రం అలాగే ఉంది. తరతరాలుగా బస్సు కోసం ఎదురుచూస్తున్నాం. కనీస రవాణా సౌకర్యం కూడా లేకపోవడం దురదృష్టకరం” అన్నారు.

**గర్భిణులు సైతం కాలినడకనే**

గిరిజన మహిళ సుశీల మాట్లాడుతూ, “మండల కేంద్రానికి లేదా అనంతపురానికి వెళ్లాలంటే ముందుగా మూడు కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సి వస్తోంది. గర్భిణులమైన సమయంలో కూడా ఆస్పత్రులకు నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. మా సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదు” అని వాపోయారు. మూడు కిలోమీటర్లు నడిస్తేనే బస్సు సౌకర్యం సురేంద్రబాబు సమస్య పరిష్కరిస్తారనే నమ్మకం

కంబదూరు మండలానికి దాదాపు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ తాండలకు రెవెన్యూ, వైద్యం, విద్య తదితర అవసరాల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎన్నో దశాబ్దాల సమస్యలకు పరిష్కారం చూపుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుపై తాండవాసులు ఆశలు పెట్టుకున్నారు. కంబదూరు--సీవీ తాండ--ఆత్మకూరు మీదుగా అనంతపురం వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరుతున్నారు. “ఇప్పటికైనా మా తాండకు ఎర్రబస్సు రావాలి” అని గిరిజనులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదే విషయమై కళ్యాణదుర్గం డిపో మేనేజర్ వివరణ అడగడానికి ఫోన్ చేయక చేయగా నేను మీటింగ్లో ఉన్న సెల్ ఫోన్ ద్వారా మెసేజ్ ఇవ్వడం జరిగింది.

# సూర్యనారాయణ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి



**రామాపురం జూన్ 02 ప్రజా జ్యోతి** రామాపురం మండల కేంద్రము లో నివాసముంటున్న సాయంకాలం పత్రిక సీనియర్ విలేకరి సూర్యనారాయణ రెడ్డి ప్రమాదవశాత్తు పడి మోకాలు సర్జరీ అయిన దృశ్య ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి ఈరోజు మధ్యాహ్నం సూర్యనారాయణ రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా విలేకరులకు ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి సహాయనిధితో పాటు వైద్య సేవలు అందించేవిధంగా తనవంతు కృషిచేస్తానని అన్నారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రమాదం ఎలా జరిగిందన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి అనుచరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణపై టీడీపీ శ్రేణులకు ఎమ్మెల్యే ఏలూరి దిశానిర్దేశం

**అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి**



**పర్చూరు జూన్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తిరుపతి, చిత్తూరు, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని నాయకులు, కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బూత్ ఏజెంట్లు, యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జులు, మండల అధ్యక్షులు, నియోజకవర్గ కమిటీలు, రాష్ట్ర కమిటీ సభ్యులు సమిష్టిగా పనిచేసి అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జాబితాలోని లోపాలను గుర్తించి సరిదిద్దడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.ఓటు హక్కు భారత రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్న ఆయన, 18 ఏళ్లు పూర్తిచేసుకున్న యువత ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్ పరిధిలో నమోదులు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను నిశితంగా పరిశీలించాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, ఇందుకు అన్ని స్థాయిల నాయకత్వం పరస్పర సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ పరిశీలకులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, వివిధ నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు.

# కొట్టే భవ్య హర్షిణి స్టోర్(కే బి ఎస్) వద్దా ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ



**నందలూరు జూన్ 02 ప్రజా జ్యోతి** నందలూరు మండల కేంద్రంలోని జనసేన నాయకుడు కొట్టే భవ్య హర్షిణి స్టోర్(కెబిఎస్) యాజమాని కొట్టే శ్రీహరి ఏర్పాటు చేసిన చల్లని మంచినీటి చలివేంద్రం 44 రోజులు పూర్తి చేసుకుంది.ఈరోజు ఎన్నారై జనసైనికుడు గురక శివ వాళ్ల కూతురు గురక చార్విక పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చెయ్యడం జరిగింది అలాగే రైల్వే కోడురు నియోజకవర్గంలోనే కాకుండ రాయలసీమలో అందరికి సుపరిచితమైన శ్రీ భగవాన్ ట్రావెల్స్ వారి సహకారంతో చల్లటి మంచి నీరు అందిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో హోటల్ శివ,సురేష్,అబ్బిగారి గొపాల్,డాల,తాటి సుబ్బరా యుడు, మహబూబ్ భాష,రంజిత్,మల్లికార్జున రాజు దాసరిగడ్డ యూత్ పాల్గొన్నారు.

# సూర్యలంకకు ప్రపంచ పర్యాటక పటం పై స్థానం కల్పించే ప్రయత్నాలు

**బాపట్ల జూన్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సూర్యలంక బీచ్‌ను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో పర్యాటక శాఖ అధికారులు, కన్సల్టెన్సీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ. 97.52 కోట్లతో చేపట్టనున్న సూర్యలంక అభివృద్ధి ప్రాజెక్టు పర్యాటక రంగంతో పాటు ఆర్థికాభివృద్ధి, సంపద సృష్టికి దోహదపడేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్వరలో సింగపూర్ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో, అక్కడి పెట్టుబడిదారులను ఆకర్షించే విధంగా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అటవీ శాఖ పరిధిలోని మడ అడవులకు ఎటువంటి నష్టం కలగకుండా పర్యావరణహిత అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అలాగే ఏటిమొగ్గలో సముద్ర నాచు ఉత్పత్తి, మహిళల ఉపాధి అవకాశాలపై ప్రత్యేక నివేదిక రూపొందించాలని ఆదేశించారు. పొట్టి






సుబ్బయ్యపాలెం నుంచి పాండురంగాపురం వరకు తీర ప్రాంత పర్యాటక అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి ఆనంద్ సత్యపాల్, కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చిన్నారుల సంక్షేమానికి సాంకేతికత అండ

**అధికారులకు ప్రత్యేక శిక్షణ**

**బాపట్ల జూన్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చిన్నారుల ఆరోగ్య, పోషకాహార మరియు అభివృద్ధి సమస్యలను ముందస్తుగా గుర్తించి తగిన చర్యలు చేపట్టే దిశగా ప్రభుత్వం కృత్రిమ మేధస్సు (ఏ ఐ) సాంకేతికతను వినియోగంలోకి తీసుకువస్తోందని జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డి. రాధా మాధవి తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారత శాఖ ఆధ్వర్యంలో బాపట్ల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవోలు, వైద్యాధికారులు, సూపర్‌వైజర్లకు ఏఐ ఆధారిత స్క్రీనింగ్ విధానం, 'నవచేతన' యాప్ వినియోగం, చిన్నారుల అభివృద్ధి సూచికల అంచనా వంటి అంశాలపై శిక్షణ అందించారు. 0 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల ఎదుగుదల, పోషకాహార స్థితి, ఆరోగ్య పరిస్థితులను సాంకేతికత సహాయంతో మరింత కచ్చితంగా పరిశీలించే విధానాన్ని వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సేకరించే సమాచారాన్ని ఏఐ విశ్లేషించి, పిల్లల్లో తలెత్తే ఆరోగ్య, అభివృద్ధి సంబంధిత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం ఈ విధానంలో ఉందని డి. రాధా మాధవి తెలిపారు. ముఖ్యంగా పోషకాహార లోపాలు, ఎదుగుదలలో జాప్యం, వైకల్యాలకు సంబంధించిన పలు లక్షణాలను






ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య సేవలకు అనుసంధానం చేయడం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని పలు మండలాలకు చెందిన అధికారులు పాల్గొన్న ఈ శిక్షణ అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలకు కూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. చిన్నారుల సంక్షేమ రంగంలో సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తరించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడనుందని అభిప్రాయపడ్డారు.

# శ్రీ సాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌కు జాతీయ స్థాయి ప్లాటినం సస్టైనబుల్ క్యాంపస్ అవార్డు

**రాయచోటి జూన్ 02 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ శ్రీ సాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (ఆటానమస్) మరోసారి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపును సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. ఈ. శ్రీనివాసమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యా రంగంలోనే కాకుండా పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధి కార్యక్రమాలలో విశిష్ట సేవలందిస్తున్న ఈ విద్యాసంస్థకు 2026 సంవత్సరానికి గాను "ప్లాటినం సస్టైనబుల్ క్యాంపస్ అవార్డు" లభించడం గర్వకారణం అని అభిప్రాయపడ్డారు. ఈ అవార్డును భారత్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ -- రీసెర్చ్ హైట్స్, హైదరాబాద్,జూన్ 1, 2026న హైదరాబాద్‌లోని గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ప్రధానం చేశారని వివరించారు. ఈ అవార్డు లిభారత్ సస్టైనబిలిటీ క్యాంపస్ మిషన్ (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా)లిలో భాగంగా పర్యావరణ హిత కార్యక్రమాలు, గ్రీన్ క్యాంపస్ అభివృద్ధి, శక్తి సంరక్షణ, వ్యర్థ నిర్వహణ, నీటి సంరక్షణ, చెట్ల పెంపకం, ప్లాస్టిక్ నియంత్రణ వంటి అనేక అంశాలలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక చర్యలను గుర్తించి ఈ పురస్కారం ప్రదానం చేయడం జరిగిందని తెలియజేశారు. కళాశాలలో అమలు చేస్తున్న ముఖ్యమైన సౌరశక్తి వినియోగం ద్వారా విద్యుత్ పొదుపు, వర్షపు నీటి సంరక్షణ (రైన్ వాటర్ హార్వెస్టింగ్), పచ్చదనం పెంపు కార్యక్రమాలు (గ్రీన్ క్యాంపస్




ఇనై టేట్యూస్), ప్లాస్టిక్ రహిత క్యాంపస్ లక్ష్యం ఘన వ్యర్థాల నిర్వహణ పద్ధతులు, విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపు కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు లభించిందని తెలియజేశారు. ఈ అవార్డు ద్వారా సంస్థ విద్యా ప్రమాణాలు మాత్రమే కాకుండా సమాజానికి బాధ్యతా యుతమైన సేవలందిస్తున్నదనేది మరోసారి రుజువైందని వివరించారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు వచ్చిన సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డాక్టర్ వి. వెంకట రమణ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. సుబాహన్, మేనేజ్మెంట్ విభాగాధిపతి డా. కె. ఇంతియాజ్, ఏఐఎంఎల్ విభాగాధిపతి డా. ఏ. నరేష్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి వి. ప్రతాప్ రావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. శ్రావణ్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి బి. సౌజన్య, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ. కరుణాకర్, బేసిక్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డా. ఎన్. నాగేంద్ర , అధ్యాపకులు, అధ్యాపకేతరులు హర్షం వ్యక్తం చేశారు.

# మహిళలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై సుధాకర్ రెడ్డి

**మహిళలకు అవగాహన సదస్సు**

**ప్రజాజ్యోతి, పోదూరు, - జూన్ -02 :** అరాచకాలు, దాడులపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని పోదూరు ఎస్సై సుధాకర్ రెడ్డి సూచించారు. పోదూరు పోలీస్ స్టేషన్ లో మంగళవారం మహిళలపై దాడులు అరాచకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చట్టాలను అవగాహన అవగతం చేసుకోవాలన్నారు. అరాచకాలు, దాడులు




జరిగినప్పుడు మహిళలు ఎదుర్కొనేందుకు చట్టాలు ఉన్నాయని, వాటిని పూర్తిగా తెలుసుకున్నప్పుడు వాటిని నియంత్రించే అవకాశం అందుపుచ్చుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్ బాబు, పోలీస్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# పాతపట్నం ఏపీ మోడల్ స్కూల్ ఽ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం.

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** స్థానిక ఏ పి. మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల, పాత పట్నం లో 2026-27 విద్యా సంవత్సరమునకు ఇంటర్మీడియట్ ఎం పి.సి/ బై పిసి/ ఎం.ఈ.సి / సి.ఈ.సి గ్రూప్ ల లోఎంపిక కాబడిన విద్యా ర్థులు జాబితాను నోటీస్



బోర్డులో ప్రద ర్శించినట్లు ప్రిన్సి పల్ కె. వి రత్నకుమారి తెలియజేశారు. అడ్మిషన్లు కొరకు సెలెక్ట్ అయిన విద్యార్థులు 10 వ తరగతి పాస్ సర్టిఫికెట్, ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్,స్టడీ సర్టిఫికేట్, విద్యార్థి, తల్లి, తండ్రి ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, కుల ఽ ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, అన్ని 3 సెట్లు,సర్టిఫికెట్ ఫోల్డర్ కవర్ తీసుకుని తేదీ 06 -6-2026 నుండి 11-06-2026 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాల కు హాజరై అడ్మిషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం ప్రిన్సిపల్ 8919820148 ను సంప్రదించవలసిందిగా సూచించారు..

# పుట్టగొడుగుల సాగుతో అదనపు ఆదాయం సాధించవచ్చు





**బాపట్ల జూన్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఈపూరుపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని తోటవారిపాలెంలో వ్యవసాయ కళాశాల మొక్కల తెగుళ్ల విభాగం ఆధ్వర్యంలో ఎస్సి సబ్ ప్లాన్ కార్యక్రమం కింద పుట్టగొడుగుల సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ అబ్దుల్ సలాం మాట్లాడుతూ పుట్టగొడుగులు అధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థమని, తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందే అవకాశముందని తెలిపారు. మన వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పాల పుట్టగొడుగుల సాగు ద్వారా రైతులు, గ్రామీణ యువత, మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. వ్యవసాయ వ్యర్థ పదార్థాలను వినియోగించి పుట్టగొడుగుల ఉత్పత్తి చేయడం వల్ల అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు. నాణ్యమైన స్పాన్ వినియోగం, పరిశుభ్రమైన సాగు పద్ధతులు అధిక దిగుబడికి దోహదపడతాయని సూచించారు. కార్యక్రమంలో రైతులు, మహిళా సంఘాల సభ్యులు, ఈఎల్పీ విద్యార్థులు పాల్గొని పుట్టగొడుగుల సాగుపై అవగాహన పొందారు. పాల్గొన్న వారికి స్పాన్, సంచులు, ఫార్మల్డీహైడ్‌తో పాటు సాగు విధానాలపై పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు.

# అమరావతి లో SIR వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** అమరావతి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రివర్యులు నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వర్క్‌షాప్‌లో సహచర శాసనసభ్యులతో పాటు పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, ఓటరు నమోదు, మార్పులు-చేర్పులు, తొలగింపులు, ఎన్నికల ప్రక్రియలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ప్రజలకు అవగాహన కల్పించే అంశాలపై ముఖ్యమంత్రివర్యులు పార్టీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు దిశానిర్దేశం చేశారు.

## అడివిని తలపిస్తున్న జగనన్న- ఇళ్ల స్థలాలు..!



**ప్రజా జ్యోతి – పల్నాడు,** మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో జగనన్న ఇచ్చిన ఇళ్ల స్థలాలు అప్పటి ప్రభుత్వంలో చాలాచోట్ల గృహాలు నిర్మించినప్పటికీ రాజుపాలెం గ్రామంలో మాత్రం అధికారులు నిర్లక్ష్యం వలన ఆ స్థలాల్లో గృహాలు నిర్మించటానికి నోచుకోలేక పోయింది స్థలం పొందిన లబ్ధిదారులు గృహాలు లేక అద్దె ఇంట్లో ఉంటూ అద్దె కట్టలేక అల్లాడిపోతున్నారు ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అయినా ఉన్నత అధికారులు ఆ స్థలాలను పరిశీలన చేసి గృహాలు నిర్మించి త్వరగా ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## వధూవరులనుఆశీర్వదించిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె:జూన్=02ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గంలోని బనగానపల్లె మండలం హుస్సేనాపురం గ్రామానికి చెందిన షేక్ జాఫర్ హుస్సేన్ దంపతుల ఆహ్వానం మేరకు, వారి కుమార్తె నూర్–ఏ–చెస్మి గారు, హుస్సేన్ భాష గారి వివాహ వేడుకకు శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో, సిరిసంపదలతో, అన్యోన్య ప్రేమానురాగాలతో కళకళలాడాలని ఆకాంక్షించారు. ఆదర్శ దంపతులుగా నిలవాలని కోరుతూ నూర్–ఏ–చెస్మి గారు, హుస్సేన్ భాష గార్లకు హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ చౌడేశ్వరి దేవి ముక్కుబడి కార్యక్రమానికి హాజరైన కాటసాని



**బనగానపల్లె :జూన్=02 ప్రజాజ్యోతి** బనగానపల్లె సాక్షి పేపర్ రిపోర్టర్ గుండం సర్వేశ్వర్ రెడ్డి నందవరం చౌడేశ్వరి దేవి అమ్మవారి మొక్కుబడి కార్యక్రమం సందర్భంగా విందు కార్య క్రమానికి హాజరు అయిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి. ఈకార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి, మల్కిరెడ్డి దస్తగిరి రెడ్డి, జిల్లెళ్ళ శంకర్ రెడ్డి, అంబటి రవి రెడ్డి,తదితరులు. పాల్గోన్నారు.

## నివాళులు అర్పించిన గంగుల బ్రిజేంద్రరెడ్డి



**శిరివెళ్ల(ఆళ్లగడ్డ) ప్రజాజ్యోతి:జూన్=02** శిరివెళ్ళ మండలం, గుండంపాడు వైసీపీ నాయకులు మరియు మాజీ సర్పంచ్ దుబ్బాల రవి కుమార్ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## ఏపీలో 21 మంది సీఐలకు డీఎస్పీలుగా పదోన్నతి



**నంద్యాల:జూన్=02 ప్రజాజ్యోతి** పోలీస్ శాఖలో భారీ స్థాయిలో పదోన్నతులు.. అధికారుల్లో హర్షం పోలీస్ శాఖలో కీలక పదోన్నతులు ప్రకటించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా... 2025–26 ప్యానెల్‌లోని 21 మంది సీఐలకు డీఎస్పీ (సివిల్) హోదా... పదోన్నతి పొందిన అధికారులు వెంటనే పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు రిపోర్ట్ చేయాలని ఆదే శాలు... డీఎస్పీలుగా పదోన్నతి పొం దిన అధికారులు ఎం. శేషు ఎండీ. సనౌల్లా ఎస్.వి. రాజశేఖర్ రెడ్డి ఎం. చంద్రశేఖర్ ఎస్. శ్రీనివాసులు రెడ్డి పి.వి.వి. నరసింహారావు వి. బాబ్జీ రావు ఆర్. నీలయ్య జి. వెంకటరమణ వి. చంద్రశేఖర్ (ఎస్‌సి) టి. సీతారాం ఎం. బుచ్చి రాజు ఎస్. రామకృష్ణ (ఎస్‌సి) సి. భాస్కర్ రెడ్డి చ. ధనుంజయ నాయుడు. హెచ్. మల్లేశ్వరరావు బి.వి. జగన్నాథ రాజు చ. తిరుపతి రావు ఎ. ఓబులేసు (ఎస్‌సి) ఎం. శివ ప్రసాద్ జి. బాలసుబ్రహ్మణ్యం రెడ్డి పదోన్నతి పొందిన డీఎస్పీలు 15 రోజుల్లోగా కొత్త పోస్టింగ్‌లో చేరాలని ఆదేశాలు. విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు రేంజ్‌లకు చెందిన అధికారులకు పదోన్నతులు

# బాకీ డబ్బుల వివాదం పై ఘర్షణ బైక్ మెకానిక్‌కు తీవ్ర గాయాలు

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :– యం. నరేష్.** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండల కేంద్రంలో బాకీ డబ్బుల విషయంలో తలెత్తిన వివాదం ఘర్షణకు దారి తీసి బైక్ మెకానిక్ తీవ్రంగా గాయపడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికంగా బైక్ మెకానిక్ షాప్ నిర్వహిస్తున్న బెవర అప్పలస్వామి వద్దకు డోల రామకృష్ణ అనే రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి తన ద్విచక్ర వాహనాన్ని మరమ్మతుల కోసం తీసుకువచ్చాడు. బైక్ మరమ్మతులు పూర్తి చేసిన అనంతరం రిపేర్ చార్జీలు చెల్లించాలని అప్పలస్వామి కోరగా, ప్రస్తుతం తన వద్ద డబ్బులు లేవని, తరువాత చెల్లిస్తానని రామకృష్ణ తెలిపినట్లు సమాచారం. అయితే ఇప్పటికే బాకీ బిల్లు ఎక్కువగా ఉందని, ఈసారి అయినా చెల్లించి వెళ్లాలని మెకానిక్ పట్టుబట్టినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఘర్షణకు దారి తీసింది. ఘర్షణ సమయంలో షాప్‌లో ఉన్న రెంచ్‌తో రామకృష్ణ, అప్పలస్వామిపై దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో అప్పలస్వామి తలకు తీవ్ర గాయం కావడంతో స్థానికులు ఆయనను వెంటనే పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు టెక్కలి జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం ఆయన టెక్కలి ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు.



పోలీసుల సమాచారం ప్రకారం, ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో భేవర అప్పలస్వామి గాయపడినట్లు నిర్ధారించారు. ఘటనపై ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# పాతపట్నంలో హెల్మెట్ బ్యాంక్ ప్రారంభించిన పోలీస్ శాఖ





**ప్రజాజ్యోతిరిపోర్టర్:– యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం మండల కేంద్రంలో స్థానిక పోలీస్ వారు హెల్మెట్ బ్యాంకును ఆంధ్ర ఒడిస్సా సరిహద్దులో గల చెక్పోస్ట్ వద్ద మంగళవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర్ రెడ్డి ఆదేశాలతో టెక్కలి సబ్ డివిజనల్ ఆఫీసర్ డి లక్ష్మణరావు అధ్యక్షతన హెల్మెంట్ బ్యాంకును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు పాతపట్నం అంబేద్కర్ కూడలి నుండి ఆంధ్ర ఒడిస్సా చెక్పోస్ట్ వరకు పోలీసులు మరియు స్థానికులు బైకులతో ర్యాలీగా చెక్ పోస్ట్ కు చేరుకోవడం జరిగింది. చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీ కార్యక్రమం నిర్వహించిన డి.ఎస్.పి డి లక్ష్మణరావు పర్లాకిమిడి నుండి పాతపట్నం వైపు వస్తున్న వాహనదారుడు హెల్మెంట్ లేకపోవడం గమనించి ఆయనకు డీఎస్పీ కౌన్సిలింగ్ ఇచ్చి ఒక కొత్త హెల్మెట్ ను హెల్మెట్ బ్యాంకు నుండి తీసి ఆయనకు తొడగడం జరిగింది. తొడిగిన అనంతరం ఈ హెల్మెట్ను మరల హెల్మెట్ బ్యాంకుకు అందించవలసిందిగా వాహనదారుడుకు డిఎస్పి తెలియజేయడం జరిగింది. రెండు మూడు రోజుల్లో వాహనదారుడు హెల్మెట్ ధరించుకొని తనకు ఇచ్చినటువంటి హెల్మెట్ ను కూడా తనతో తీసుకుని వచ్చి హెల్మెట్ బ్యాంకుకు అప్పగించవలసిందిగా డి.ఎస్.పి వానదారుడుకు తెలిపారు. హెల్మెట్ బ్యాంకు నుండి తీసుకున్నటువంటి హెల్మెట్ కు ఎటువంటి చార్జి చేయబడదని తెలిపిన డి.ఎస్.పి. హెల్మెట్ బ్యాంక్ ముఖ్య ఉద్దేశం ఎవరైనా ఇంటి వద్ద బయలుదేరే సమయంలో కంగారులో హెల్మెట్ ను మరిచి వచ్చినటువంటి వాన దారులకు, హెల్మెంట్ కొనుక్కోలేనటువంటి స్థితిలో ఉన్న వాహనదారులకు ఈ హెల్మెట్ బ్యాంక్ అన్నది ఎంత ఉపయోగకరమని డి.ఎస్.పి అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి డిఎస్పి డి. లక్ష్మణరావు, తోపాటు కొత్తూరు సీఐ సిహెచ్ ప్రసాద్ రావు, పాతపట్నం ఎస్ఐ కే మధుసూదనరావు, మెలియాపుట్టి ఎస్సై ఎండి అమిర్ అలీ, మరియు పోలీస్ సిబ్బంది స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# పరిశ్రమల స్థాపనకు అనుమతులు వేగవంతం చేయాలి

**స్థానిక యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలే లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**మదనపల్లి, జూన్ 02 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లాలో పరిశ్రమల స్థాపన, అభివృద్ధికి సంబంధించిన అనుమతుల ప్రక్రియను మరింత వేగవంతం చేసి పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం మదనపల్లి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సింగిల్ డెస్క్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గత 35 రోజుల కాలంలో పరిశ్రమల స్థాపన, విస్తరణ, రీన్యూవల్‌ల కోసం మొత్తం 27 దరఖాస్తులు అందాయని తెలిపారు. వాటిలో 16 పరిశ్రమలకు సంబంధిత శాఖలు అనుమతులు, రెన్యూవల్ మంజూరు చేశాయని, మరో 10 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు.పరిశీలనలో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత గడువులోపు పరిష్కరించి అవసరమైన అనుమతులు జారీ చేయాలని పర్యావరణ పరిరక్షణ, ఫ్యాక్టరీల శాఖ అధికారులను ఆదేశించారు.చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి పెట్టుబడి రాయితీల కింద జిల్లాలోని ఉత్పాదక రంగానికి చెందిన 27 యూనిట్లకు రూ.3.76 కోట్ల విలువైన రాయితీల మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు.ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజిపి) కింద జిల్లాలో 74 యూనిట్లకు రూ.2.26 కోట్ల మార్జిన్ మనీ విడుదల చేసినట్లు తెలిపారు. 2026–27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 27 యూనిట్లకు వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న పీఎంఈజీపీ దరఖాస్తులను బ్యాంకులు త్వరితగతిన పరిశీలించి రుణాలు మంజూరు చేయాలని సూచించారు.జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, అన్నమయ్య జిల్లాను పరిశ్రమల అభివృద్ధికి అనువైన జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కె. కృష్ణ కిశోర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ వై.వి.కే. సుబ్బారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సౌత్ఇండియా లెవెల్లోకుస్తీ పోటీల్లోప్రతిభ!..

**అభినందించిన కలెక్టర్ దినేష్ కుమార్!..**



**వి.ఆర్.పురం,మే2(ప్రజాజ్యోతి ప్రతినిధి)**సౌత్ ఇండియా లెవెల్ కుస్తీ పోటీల్లో రెజ్లింగ్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనపరిచారని,పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, (ఐ.ఏ.ఎస్) అభినందించారు. మంగళవారం,ఈసందర్భంగా వారిని అభినందించి, మాట్లాడుతూ, పోలవరంజిల్లా వరరామచంద్రపురం మండల ప్రభుత్వగిరిజన సంక్షేమఆశ్రమ బాలి కొన్నత పాఠశాల సోములగూడెం,కిచెందిన మడకం సురేఖ, బంధం సరిత,గతనెల 16,17, తేదీలలో కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో జరిగిన సౌత్ ఇండియా జాతీయ స్థాయి రెజ్లింగ్, పోటీల్లో పాల్గొని సురేఖ,33 కేజీల, విభాగంలో కాంస్యం పతకం సాధించగా,బంధం సరిత 36, కేజీల విభాగంలో రజత పతకాన్ని సాధించారని, పోలవరం జిల్లా కి ఇంతటి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చినందుకు పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,ఐ.ఏ.ఎస్, సూచించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం రంపచోడవరంలో వారికి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పూరి శివ కుమార్,(కోచ్),మడకం భద్రమ్మ,(పి.డి)తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పండు క్యాంపియన్ చేశాం!..

**ఓఆదివాసీ గిరిజన కుటుంబానికి అండగా ఉన్నాం!..**

**జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..**





**వి.ఆర్.పురం,జూన్2(ప్రజాజ్యోతిప్రతినిధి)** కష్టంలోఉన్న ప్రతీఒక్కరికీ జనసేనపార్టీ తోడుగాఉండి కష్టంలో పాలుపం చుకొం టుందని మీకష్టాన్ని మాకష్టంగా భావించి మీకుఅండగా నిలుస్తామని,జీడిగుప్ప వాస్తవ్యులు,మైథిలీ,ప్రభాకర్, కుటుంబాన్ని ఓదార్చామని,జనసేనపార్టీ అధ్యక్షకార్యదర్శిలు ములకాల సాయికృష్ణ,బాగుల అంజన్ రావు, వీర మహిళ బాగుల ప్రమీలరాణి, స్పష్టం చేశారు.మంగళవారం జీడిగుప్ప పంచాయతీ, అదే గ్రామానికి చెందిన 7 నెలల బాలుడు,పేరు గోవర్ధన్ రెడ్డి, తల్లిదండ్రులు ప్రభాకర్, మైథిలీ,జీడిగుప్ప గ్రామం, అనారోగ్యంతో బాధపడుతూ కొత్తగుడెంలోని ఒక ప్రైవేట్ "యామిని" పిల్లలఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు.రెక్కాడితే కానీ కడుపు నిండని నిరుపేద కుటుంబం.విషయం తెలుసుకున్న జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,కొంతమంది సహృదయం కలిగినవాట్సప్ గ్రూప్ సభ్యులుసహకారంతో పండు క్యాంపియన్ చేసి ఆనిరుపేద కొండరెడ్డి గిరిజన కుటుంబానికి అండగా నిలిచారు."యామిని"పిల్లల యాజమాన్యంతో,మాట్లాడి,వైద్య నిపుణులతో ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారా మాట్లాడుతూ,నిరుపేద కుటుంబానికి, తోడైనిలి చారు.ఆరోగ్యం కుదుట పడటంతో డిచార్జీ చేశారు.ఫీజ్ కూడా తగ్గించి మాట్లాడి ఆకుటుంబానికి దిక్కైనిలిచారు. ఖర్చుల నిమిత్తం 20,000/-రూపాయల నగదు ఆ ఫ్యామిలీకి అందించారు. పండ్లు,బట్టలు, ఆఇంటికివెళ్లి ఓదార్చిఅందించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ,కష్టాలు వస్తూ ఉంటాయి.వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. మీకుఅన్నీవేళలా అండగా జనసేనపార్టీ ఉంటుందని,మీకు ఏఅవసరం వచ్చినా సంప్రదించాలని కోరారు.ఈకార్యక్రమంలో జనసైనికులు గ్రామ స్తులు తదితరులు హాజరయ్యారు.

# రెండు చుక్కలతో పోలియో మహమ్మారిని తరిమివేద్దాం





**తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (ప్రజా జ్యోతి)** పోలియో రాకుండా చిన్నపిల్లలకు రెండు పోలియో చుక్కలు వేసినట్లయితే, పోలియో పూర్తిగా నివారించవచ్చని తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. బద్వేల్ పట్టణంలోని తొట్టిగారిపల్లె లో మంగళవారం ఆశ మీటింగ్ సిహెచ్ఓ చంద్రావతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమం ఈనెల 28, 29 ,30 ,మూడు రోజులపాటు కార్యక్రమం జరుగుతుందన్నారు. మండలంలో పోలియో బూతులను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మొదటి రోజు బూతులలో, రెండు, మూడు రోజులలో ఇంటింటి సర్వే చేసి, మిగిలిన పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం జరుగు తుందన్నారు. 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు, తల్లిదండ్రులు తప్పక పోలియో చుక్కలను వేయించాలన్నారు దోమలు పుట్టకూడదు, కుట్టకుండా లార్వా సర్వే చేయాలన్నారు. అప్టేట్, ఆయిల్ బాల్స్ వేసి దోమలను లేకుండా చేయాలన్నారు. డెంగ్యూ మలేరియాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, వాటిని రాకుండా నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ రావు, ఏఎన్ఎంలు, ఆశాలు, పాల్గొన్నారు.

# వైద్యం కోసం వచ్చే దివ్యాంగ రోగులను ఇబ్బంది పెట్టకండి అధ్యక్షురాలు గుంతకల్లు పద్మ



**గుంతకల్లు జూన్ 2 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే దివ్యాంగ రోగులను ఇబ్బంది పెట్టకుండా వైద్య సేవలు అందించాలని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ అజేంద్రరావు కు గుంతకల్లు పట్టణానికి చెందిన దివ్యాంగుల హక్కుల పోరాట సాధన సమితి సభ్యులు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షురాలు గుంతకల్లు పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులలో చాలామంది దివ్యాంగులేనని వారికీ ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన ప్రత్యేక వసతులు కల్పించక పోవడం వల్ల అనేక ఇబ్బందు లకు గురవుతున్నారని ఇది భారత ప్రభుత్వం దివ్యాంగుల హక్కుల చట్టం, 2016 (ఆర్.పీ. డబ్ల్యూ. డి)యాక్ట్ ప్రకారం అగౌరపరచడమేనని ముఖ్యంగా చికిత్స కోసం వచ్చే దివ్యాంగ రోగులను గంటల తరబడి క్యూలైన్లో నిరీక్షణ చేయించడం అలాగే ల్యాబ్ దగ్గర మందులు తీసు కునే దగ్గర అడ్మిట్ చేయించు కునే దగ్గర అత్యవసర పరిస్థి తుల్లో డాక్టర్ దగ్గరకు రోగిని వీల్ చైర్ లో తీసుకెళ్లకుండా నడిపించడం నిర్లక్ష్యం వహిం చడం మొదలైనవని చట్టాన్ని ధిక్కరించడం అవుతుందని తక్షణమే చట్టాన్ని అమలు చేస్తూ దివ్యాంగులకు న్యాయం చేయాలని వారి పట్ల జాలి ప్రేమ దయా కరుణ కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు బళ్లారి జఫ్రూలా ఖాన్, ప్రధాన కార్యదర్శి సురేంద్ర, కోశాధికారి ఫోటోగ్రాఫర్ నీలకంఠ, ఉపాధ్యక్షులు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# నక్కలదిన్నె పి హెచ్ సి కి దాతల సహకారం



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (ప్రజా జ్యోతి)**కడప జిల్లా చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల సౌకర్యార్థం కోసం కొంత మంది దాతలు సహకారం అందించినట్లు నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.ఓబులేసు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఓబులేసు మాట్లాడుతూ నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొన్ని వసతులు లేని కారణంగా కొంత మంది దాతలు ముందుకు వచ్చి కొన్ని పరికరాలు, స్టేషనరీ ఐటమ్స్, నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. మైదుకూరు పట్టణానికి చెందిన డాక్టర్ మాచనూరు శృతి తరుపున వారి తండ్రి జిల్లా బిజె పి ఉపాధ్యక్షుడు మాచనూరు సుబ్బారాయుడు ఆరోగ్య కేంద్రానికి కావలసిన స్టేషనరీ ఐటమ్స్ ఇచ్చారని, చాపాడు మండలానికి చెందిన వెన్నపూస కిశోర్ కుమార్ రెడ్డి ఆక్వాగార్డ్ వాటర్ పిల్టర్ ఏర్పాటు చేశారని డాక్టర్ ఓబులేసు తెలియజేశారు. అలాగే శెట్టిపల్లె నాగేశ్వర్ రెడ్డి, నందిమండం మల్లిఖార్జున రెడ్డి ,పిహెచ్ సి కి ప్రింటర్ ను ఇచ్చారని, ఆరోగ్య కేంద్రానికి వస్తువులు ఇచ్చి సహకారం అందించిన దాతలను డాక్టర్ సూపర్ వైజర్స్, యం ఎల్ హెచ్ పి లు, ఎ ఎన్ యం లు, ఆశా కార్యకర్తలు, కలిసి చిరు సన్మానం చేసి వారికి కృతజ్ఞతలు తెలియజేసి వారిని అభినందించారు. అలాగే ప్రొద్దుటూరు చెందిన సాధన నర్సింగ్ కాలేజీ వారు 150 మీటర్స్ పైపులు,నీటి బిందెలు ఆసుపత్రికి అందించారని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాపాడు బిజె పిమండల అధ్యక్షుడు చిన్న గోపాల్ రెడ్డి, బిజెపి నేతలు,, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్, బుక్ లెట్ విడుదల.

**కార్యక్రమంలో పాల్గొన్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి**



**నంద్యాల (కర్నూల్) ప్రజాజ్యోతి :జూన్=02** కర్నూలు టౌన్ లోని ఎస్వీ కాంప్లెక్స్ లో కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గౌ. శ్రీ ఎస్వీ మోహన్ రెడ్డిలి గారి అధ్యక్షతన నిర్వహించిన చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లులి పోస్టర్, బుక్ లెట్ విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లి మరియు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులులి గౌ. శ్రీ చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి. వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఈ నెలలో జరుగబోయే చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా నిర్వహించే లినిరసన కార్యక్రమాల గురించి వివరించి అందులో ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన అబద్ధపు హామీల వల్ల మోసపోయిన మహిళలు, నిరుద్యోగ యువతి యువకులు, రైతులు, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలపడం జరిగింది.

## ఎన్ ఎస్ ఎఫ్ డిసి పథకాని అమలు చేయాలని ఎస్సీకమీషన్ చైర్మన్ కు వినతి పత్రంఅందజేసి

**న మాలల రాష్ట్ర కార్యధర్శి దస్తగిరి**



**నంద్యాల:జూన్=02 ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ జోహార్ గారికి మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్కు నిధులు మంజూరు చేయాలని ఎన్ఎస్ఎఫ్ డిసి పథకాన్ని పునరుదించాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో 41 నోటీసు రద్దు చేయాలని తదితర డిమాండ్లతో వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో మాల సంఘాల రాయలసీమ గౌరవ అధ్యక్షులు అశోకు రత్నం బేరాక గాస్పుల్ అసెంబ్లీ వ్యవస్థాపక అధ్యక్షులు పాస్టర్ పిడతలు ఏసు రాజు మాల మహానాడు జిల్లా కార్యదర్శి కేశవుడు తదితర మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసీవలస గ్రామాలపై అధికారులు దృష్టిపెట్టాలని!..

**మౌలిక సదుపాయాలు కల్పించాలని!..**

**సి.పి.ఎం,పార్టీ జిల్లా నాయకులు సున్నంరాజులు!..**



**వి.ఆర్.పురం,జూన్ 2(ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఆదివాసీ వలస గ్రామాలపై అధికారులు దృష్టి పెట్టాలని,మౌలిక సదుపాయాలు కల్పించాలని,సమస్యలుపరిష్కరించాలని,సి.పి.ఎం,పార్టీ బృందం సభ్యులు డిమాండ్ చేశారు.మంగళవారం సి.పి.ఎం,పార్టీ బృందం వలస ఆదివాసీ గ్రామాలలో పర్యటించారు.ఈసందర్భంగా సి.పి.ఎం,పార్టీ జిల్లా నాయకులు సున్నం రాజులు,మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.క్యాస్ట్ సర్టిఫికెట్స్,పరిశీలించారు.గ్రామలు మౌలిక సదుపాయాలు లేమితో ఉన్నాయని అన్నీ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. సోడిపాడు, సున్నమట్కా, ధర్బలంక,రామాపురం, గ్రామాలలోఉన్న సమస్యలను, అడిగి తెలుసు కున్నారు.చదువుతోనే అన్నీసాధ్యమని చదువు వయస్సు వచ్చిన పిల్లలను పాఠశాలకు పంపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య, పులి బుజ్జి,సత్తిబాబు,రాజు, దుర్గారావు,తాతబాబు,వడ్లాది రమేష్,మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ మెడికల్ స్టోర్ ఆధ్వర్యములో ఉచితంగా కీళ్ళ నొప్పుల ఆయిల్ పంపిణీ......



**చాగలమర్రి జూన్ 02( ప్రజాజ్యోతి న్యూస్) ;** మండల కేంద్రమైన చాగలమర్రిలో ముత్యాల పాడు బస్టాండ్ సమీపంలో రామకృష్ణ మెడికల్ స్టోర్ సహకారముతో మంగళవారం ఎస్ కె ఎన్ ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నై కంపెనీ ఆధ్వర్యములో కీళ్ళ నొప్పులకు , మోకాళ్ళ నొప్పులకు , ఇతర ఏ నొప్పులకైనా ఉపయోగపడే ఫెన్లాంగ్ సాచెట్స్ ఫెన్లాంగ్ రోల్ ఆన్ ఫెన్లాంగ్ ఆయిల్ బాటిల్స్ ఉచితంగా తొమ్మండ్రు నాగేంద్ర కుమార్ కస్టమర్లకు ఇచ్చారు.నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ మంగళవారం షాపుకి వచ్చిన కస్టమర్లకు రోగులకు ఆయిల్ , సాచెట్స్ దాదాపుగా 80 మందికి ఇచ్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ఆఫీసర్ శ్రీరామ్ హరిశ్చంద్ర రెడ్డి విజయ్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ వెన్నుపోటుకు రెండేళ్లు... మోసాలు, నయవంచనపై పుస్తకం, పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ.. వైసీపీ



**నంద్యాల:జూన్=02 ప్రజాజ్యోతి** తెలుగునాట ప్రజాస్వామ్యం నిలువునా వంచనకు గురైందా? అధికార పీఠం కోసం ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయా? నమ్మి ఓటేసిన రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన బహుమతి “వెన్నుపోటు” మాత్రమేనా? అవునంటోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ! నేడు నంద్యాల వేదికగా వైసీపీ జిల్లా కార్యాలయంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల వైఫల్యాలపై వైసీపీ నేతలు జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మాజీ ఎమ్మెల్యే లు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, గంగుల బీజేంద్రనాథ్ రెడ్డి, సిఇసి మెంబర్ పి.పి నాగిరెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకుడు పి.పి మధుసూదన్ రెడ్డి, హాజరై వెన్నుపోటు రెండేళ్లు...కూటమి ప్రభుత్వ మోసాలపై పుస్తకం, వాల్ పోస్టర్, కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి యుద్ధభేరి మ్రోగించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో..జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 2 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా... ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చలేదని, రాష్ట్ర ప్రజలను నయవంచన, మోసం చేసి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలను కల్పించలేదని నిరుద్యోబృతి మహిళలకు శ్రీనిధి పథకం అమలుకలేదని తల్లికి వందనం, రైతుభోరోసా వంటి పథకాలను పూర్తిస్థాయిలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించలేది, మొక్కజొన్న రైతులను నట్టేట ముంచారని, అలాగే జొన్నల కొనుగోలుకూడా అరకొరగా చేపట్టారని విమర్శించారు. ఎన్నికల సమయంలో మీడియా ప్రతినిధులకు మూడు బెడ్‌రూమ్‌ల ఇళ్లు ఉచితంగా ఇస్తామని నంద్యాల శ్రీనివాస్ సెంటర్‌లో ప్రకటించిన హామీని సైతం ప్రభుత్వం అమలు చేయలేదన్నారు.ప్రజలతో పాటు మీడియా ప్రతినిధులను కూడా మోసం చేసిన ప్రభుత్వం ఇదేనని విమర్శించారు .2029లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మీడియా ప్రతినిధుల సొంతింటి కలను సాకారం చేస్తారని చెప్పారు..!! “విజన్ కాదు.. వెన్నుపోటే టీడీపీ నైజం” అంటూ మండిపడ్డారు. అధికారంలోకి రాకముందు ఆకాశమే హద్దుగా హామీల వర్షం కురిపించారని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. టీడీపీ రెండేళ్ల వైఫల్యాలను ఎండగట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీడియా సమావేశాల్లో జగన్నామస్మరణ తప్ప రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రస్తావించలేదన్నారు. డైవర్ట్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. నంద్యాల నియోజకవర్గంలో సీనియర్ మంత్రి ఈ రెండేళ్ల పాలనలో నంద్యాలలో ఎటువంటి అభివృద్ధి చేపట్టలేదని, వైసీపీ అధికారంలో ఉన్న కాలంలో చేపట్టిన పనులను నేటికి పూర్తి చేయలేదని 6సార్లు మంత్రి పదవిలో ఉన్న సీనియర్ నాకయుడు నంద్యాల అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. నంద్యాలలో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్సార్ విగ్రహాన్ని నడిబొడ్డులో సీసీ కెమెరాల మధ్య పట్టపగలు విగ్రహాన్ని ధ్వంసం చేస్తుంటే పోలీసు వ్యవస్థ పర్యవేక్షణలో ఉన్న కమాండ్ కంట్రోల్ రూంలో విధ్వంస దృశ్యాలను చూస్తూ ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఇది పోలీసు నిఘావైఫల్యంగా భావిస్తున్నామన్నారు. ఒక పథకం ప్రకారం విగ్రహాన్ని ధ్వంసం చేసి వైసీపీ కార్యకర్త అని ముద్రవేసి పథక రచన చేశారని, టీడీపీ నాయకుల తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి గురించిన వివరాలను ఫోటోలను ఘటన జరిగిన కొద్ది నిమిషాల్లో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం దారుణంగా ఉందన్నారు. ఆ వ్యక్తి పై పోలీసులు కఠిన చర్యలు చేపట్టకపోగా టీడీపీ వారు ఇచ్చిన స్క్రిప్ట్ ప్రకారం వ్యవహరించారని విమర్శించారు. మతిస్థిమితం లేదని ఒక సారి, వైసీపీ కార్యకర్త అని మరోసారి ఇలా వారు ఇష్టం వచ్చినట్లుగా పోలీసులు వంతపాడారని అన్నారు. తమకు నచ్చిన రీతిగా స్టేట్మెంట్ తీసుకొని బెయిలబుల్ కేసును నమోదు చేశారని పేర్కొన్నారు. కేవలం తమ అదినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు సంనయాన్ని పాటించమన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే విగ్రహధ్వంసం కుట్ర జరిగిందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. కార్యక్రమంలో నంద్యాల నియోజకవర్గం పరిశీలకుడు సద్దల సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ శశికళ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ రామలింగా రెడ్డి, సాయినాథ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాల్మిల్ అమీర్, మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృతారాజ్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పురుషోత్తమ రెడ్డి, జిల్లా ఎస్టీ కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్, వైసీపీ నాయకులు లాల్ స్వామి, సాయిరాం రెడ్డి, కృష్ణ మోహన్, శ్రీకాంత్ రెడ్డి, మునయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చుక్క నీటికోసం చాతకపక్షుల్లా ఎదురుచూపులు..!

**లక్ష్మీపురంలో తాగునీటి సంక్షోభం తీవ్రం**

**పేరుకే పైప్‌లైన్.. ప్రజలకు అందని నీటి సరఫరా**

**సమయపాలన లేక మహిళలు, వృద్ధుల అవస్థలు**

**అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం**

**సమస్య పరిష్కరించకపోతే ఖాళీ కుండలతో ఆందోళనకు సిద్ధం**



**ఎటపాక, జూన్ 02 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. మండుతున్న ఎండలకు తోడు తాగునీటి కొరత గ్రామస్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. గ్రామంలో పైప్‌లైన్ వ్యవస్థ అందుబాటులో ఉన్నప్పటికీ, సరైన నిర్వహణ లేకపోవడంతో ప్రజలకు ఆశించిన ప్రయోజనం అందడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలోని సెంటర్ ప్రాంతంలో దాదాపు 40 నుంచి 50 వరకు పైప్‌లైన్ కనెక్షన్లు ఉన్నప్పటికీ, నీటి సరఫరా నిర్ణీత సమయాల్లో జరగడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. నీటి సరఫరా ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో మహిళలు, వృద్ధులు గంటల తరబడి కుళాయిల వద్ద వేచి చూడాల్సి వస్తోందని వాపోతున్నారు.వేసవి కాలంలో కనీస అవసరాలకు కూడా తాగునీరు అందకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో నీటి కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు పేర్కొంటున్నారు. పైప్‌లైన్ వ్యవస్థ ఉన్నప్పటికీ, సమర్థవంతమైన పర్యవేక్షణ లేకపోవడమే సమస్యకు ప్రధాన కారణమని ఆరోపిస్తున్నారు. తాగునీటి సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్పందించి నిరంతరాయంగా, నిర్ణీత సమయాల్లో నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకపోతే ఖాళీ కుండలతో రోడ్డెక్కి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. వేసవి కాలంలో ప్రజలు నీటి కోసం అల్లాడకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఆంధ్రులకు మేం వ్యతిరేకం కాదు



**హైదరాబాద్ :** గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో నిరంకుశ వైఖరి నడిచిందని ఎమ్మెల్సీ, టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు కనీసం నిరసన వ్యక్తం చేసుకోవడానికి కూడా ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేశారని మండిపడ్డారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో నిజమైన ప్రజాస్వామ్య స్వేచ్ఛ వచ్చిందని ఆయన పేర్కొన్నారు. నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ 12వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ అస్తిత్వాన్ని, సంస్కృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, రాష్ట్ర ఆకాంక్షలకు అడ్డుపడితే తాము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అరవై ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని కోదండరాం ఈ సందర్భంగా గుర్తుచేశారు. నాడు అప్పటి పాలకులతో ప్రాణాలకు తెగించి కొట్లాడి స్వరాష్ట్రాన్ని తెచ్చుకున్నామని, పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో నాడు యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, అప్పటి ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. తెలంగాణ సాధనలో ప్రజలు ఏ విధంగా భాగస్వాములయ్యారో, ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధిలో కూడా ప్రజలంతా తమ వంతు సూచనలు, సలహాలు అందించాలని కోరారు. సమసమాజ స్థాపన కోసం సాగే పోరాటంలో కలిసివచ్చే ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తామని, కానీ తెలంగాణ ప్రయోజనాలకు తూట్లు పొడవాలని చూస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఇదే సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సఖ్యత చాలా ప్రాముఖ్యమైనదని కోదండరాం వ్యాఖ్యానించారు. తాము ఎప్పుడూ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వ్యతిరేకం కాదని, కేవలం తెలంగాణపై నాటి ఆంధ్ర పాలకుల పెత్తనాన్ని మాత్రమే తాము వ్యతిరేకించామని స్పష్టం చేశారు. అయితే ఇటీవల కాలంలో చిన్న చిన్న విషయాల్లో సైతం ఆంధ్రప్రదేశ్ నాయకులు ఇక్కడ తలదూరుస్తూ రాజకీయాలు చేయాలని చూడటం సరికాదన్నారు. రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు తప్పు కావొచ్చేమో కానీ, ఆయనకు ఉన్న సమాచారంతోనే ఆయన మాట్లాడారని.. దానికి సమాధానం చెప్పుకోవడానికి ఆయనకు ఒక అవకాశం ఇవ్వాలే తప్ప, దాన్నే అడ్డుపెట్టుకుని ఆంధ్ర నాయకులు ఇక్కడి భావప్రకటన స్వేచ్ఛను అణచివేయాలని చూస్తే తెలంగాణ సమాజం అస్సలు ఒప్పుకోదని కోదండరాం హెచ్చరించారు.

# బద్వేల్ పోలీస్ స్టేషన్‌లో హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ కార్యక్రమం



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 2 (ప్రజా జ్యోతి)** పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బద్వేల్ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన మూడు రోజుల హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. బద్వేల్ పట్టణ మరియు రూరల్ సర్కిల్ సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం చివరి రోజున బద్వేల్‌కు చెందిన మెడిటేషన్ గురు టీచర్ మస్తాన్ రెడ్డి పర్యవేక్షణలో జరిగింది. ఈ మూడు రోజుల కార్యక్రమంలో పోలీస్ సిబ్బందికి మానసిక ప్రశాంత, ఒత్తిడి నిర్వహణ, ఏకాగ్రత పెంపొందించే విధానాలపై శిక్షణ ఇచ్చారు. విధి నిర్వహణలో ఒత్తిడిని తగ్గించుకుని మెరుగైన సేవలు అందించేందుకు ఈ మెడిటేషన్ ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. విధులతో పాటు మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టడం వల్ల పని సామర్థ్యం పెరుగుతుందని పోలీస్ అధికారులు అభిప్రాయపడ్డారు. పోలీస్ శాఖ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల సిబ్బంది ఆరోగ్యం, మానసిక స్థైర్యం మెరుగుపడి ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించే అవకాశం ఉంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ అర్బన్ సీఐ రామకృష్ణ, రూరల్ సీఐ కృష్ణయ్య, అర్బన్ ఎస్ఐలు సర్కిల్ ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నారా లోకేష్ ను కలసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బిర్రు గుర్రప్ప



**జమ్మలమడు టౌన్ ప్రజా జ్యోతి న్యూస్** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బిర్రు గుర్రప్ప అలియాస్ సంతోష్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆయన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌ను, అలాగే టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు.తనను టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా మరియు రాయదుర్గం నియోజకవర్గ పరిశీలకులుగా నియమించి, తనపై నమ్మకం ఉంచినందుకు గానూ నారా లోకేష్ కి, పల్లా శ్రీనివాసరావు కి బిర్రు గుర్రప్ప (సంతోష్) ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా బిర్రు గుర్రప్ప అలియాస్ సంతోష్ మాట్లాడుతూ అధిష్ఠానం తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రాయదుర్గం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శ్రేణులను సమన్వయం చేసుకుంటూ నిరంతరం శ్రమిస్తానని బిర్రు గుర్రప్ప పేర్కొన్నారు.

# పెంచిన వాణిజ్య సిలిండర్ ధరలను ఉపసంహరించాలి.

**- జూవీ నాయకులు వీరణాల శివ నారాయణ డిమాండ్.**




**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** కేంద్ర ప్రభుత్వం వరుసగా పెట్రోల్,డీజల్,గ్యాస్ ధరలు పెంచుకుంటూ ప్రజల పై భారాలు మోపుతుందని మళ్ళీ ఇప్పుడు వాణిజ్య సిలిండర్ పై 42 రూపాయలు పెంచిందని ఈ ధరల పెరుగుదల కు హద్దే లేదా అని జూవీ నాయకులు వీరణాల శివ నారాయణ తెలిపారు.మంగళవారం నాడు జూవీ ఆధ్వర్యంలో పెరిగిన వాణిజ్య గ్యాస్ సిలిండర్ పై 42 రూపాయలు పెంపును నిరసిస్తూ మైలవరం నందు గ్యాస్ ను ఎత్తుకొని ప్రజల పై భారాలు ఆపాలని కోరుతూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ వరుసగా పెట్రోల్,డీజల్,గ్యాస్ ధరలు పెరుగుతూ గత కొద్ది రోజులు నుండి ధరలు పెరగలేదు అని సామాన్య ప్రజలు అనుకుంటుండగానే మళ్ళీ వాణిజ్య సిలిండర్ పై 42 రూపాయలు పెంచి ప్రజల పై పిడుగు కేంద్రం వేసింది అన్నారు.చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా వాణిజ్య సిలిండర్ పై 900 పెంచి మళ్ళీ ఇప్పుడు 42 పెంచి సామాన్య ప్రజలు టి,హోటల్, చిన్నపాటి బజ్జి కొట్టు వ్యాపారాలు దెబ్బతినే పరిస్థితి నెలకొంది అన్నారు.దీని ద్వారా రోడ్డు మీద బ్రతికే వ్యాపారులు నష్టపోవడమే కాకుండా ధరలు కూడా పెరిగే అవకాశం ఉన్నదని అన్నారు.ఇది పేదల ప్రభుత్వం కాదని కార్పొరేట్ల ప్రభుత్వం అని విమర్శించారు.ఈ పెరిగే ధరలకు ముగింపు లేదా అని ప్రశ్నించారు.పెంచిన ధరలు ఉపకరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జూవీ మైలరవం మండల కార్యదర్శి కొండయ్య,నాయకులు పల్లా.లక్ష్మీ నారాయణ, సంజీవ రాయుడు,మోహన్,నాగన్న,పాల. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు తీరిన నిరీక్షణ.. హైదరాబాద్‌కు ఐమాక్స్!




హైదరాబాద్ సినిమా ప్రేమికుల దశాబ్ద కాలపు నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడబోతుంది. భాగ్యనగరానికి ఐమాక్స్ (×పీూ౹శ) ఫార్మాట్ అధికారికంగా తిరిగి వస్తున్నట్లు ఐమాక్స్ కార్పొరేషన్ మరియు ప్రముఖ సినిమా చైన్ ఏషియన్ సినిమాస్(ూాంఋఱఅ జఱఅవమ్రుం) సంయుక్తంగా ప్రకటించాయి. గతంలో ప్రసాద్స్ ఐమాక్స్‌లో ఈ ఫార్మాట్ నిలిచిపోయిన తర్వాత, సుమారు 11 ఏళ్లుగా హైదరాబాద్ ప్రేక్షకులు సరైన ఐమాక్స్ స్క్రీన్ కోసం ఎదురుచూస్తున్నారు. +వశీస్త్రతీఝజూష్త్రఱఎ =వటవతీవఅఎవ అయితే తాజాగా కుదిరిన ఒప్పందం ప్రకారం, సూపర్ స్టార్ మహేష్ బాబు, దగ్గుబాటి ఫ్యామిలీ, ఏషియన్ సినిమాస్ అధినేత సునీల్ నారంగ్ భాగస్వామ్యంతో కూడిన ఏఎంబీ సినిమాస్ (ూవీదీ జఱఅవమ్రుం) బ్రాండ్ కింద భారతదేశంలో మూడు సరికొత్త ఐమాక్స్ విత్ లేజర్ (×పీూ౹శ ఱఱష్ట్ర ఎఎఝంవతీ) స్క్రీన్లను ఏర్పాటు చేయనున్నారు. వీటిలో రెండు స్క్రీన్లు హైదరాబాద్‌లోనే అందుబాటులోకి రానున్నాయి. ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని చారిత్రాత్మక సుదర్శన్ 70వీవీ థియేటర్ స్థానంలో నిర్మితమవుతున్న 'ఏఎంబీ క్లాసిక్' (ూవీదీ జశ్రీఝంంఱఎ) లో నగరంలోనే మొదటి సరికొత్త ఐమాక్స్ స్క్రీన్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. ఈ స్క్రీన్ 2026 చివరి నాటికి ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. మిగిలిన రెండు లోకేషన్లను 2028 నాటికి పూర్తి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. 4ఖ విజువల్స్, అత్యాధునిక ప్రొజెక్షన్ టెక్నాలజీ, అద్భుతమైన సౌండ్ సిస్టమ్‌తో అత్యంత లీనమయ్యే అనుభూతిని అందించేలా ఈ లేజర్ స్క్రీన్లను డిజైన్ చేస్తున్నారు. ముఖ్యంగా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, మహేష్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' విడుదలకు ముందే ఈ ఐమాక్స్ థియేటర్ అందుబాటులోకి రానుండటంతో టాలీవుడ్ సినీ వర్గాల్లో మరియు అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. హైదరాబాద్ ప్రేక్షకుల సినిమా పిచ్చినే నమ్ముకుని సరికొత్త టెక్నాలజీతో వస్తున్న ఈ సరికొత్త థియేటర్ మళ్లీ పాత ఐమాక్స్ లీనమయ్యే మ్యాజిక్‌ను రీక్రియేట్ చేయబోతోందని ఏషియన్ సినిమాస్ అధినేతలు సునీల్ నారంగ్, భరత్ నారంగ్ సంతోషం వ్యక్తం చేశారు.





## బాలీవుడ్ క్రేజీ లవ్ ట్రయాంగిల్..

## ఆకట్టుకుంటున్న రష్మిక, షాహిద్ కపూర్ 'కాక్‌టెయిల్ 2' ట్రైలర్!

బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్, స్టార్ హీరోయిన్లు కృతి సనన్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో రాబోతున్న చిత్రం కాక్‌టెయిల్ 2. జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. 2012లో సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకొణె, డయానా పెంటీ కాంబినేషన్‌లో వచ్చి సూపర్ హిట్ 'కాక్‌టెయిల్' సినిమాకు ఇది సీక్వెల్‌గా వస్తోంది. హోమి అదజానియా దర్శకత్వం వహించిన ఈ చిత్రం, ఇటలీలోని అందమైన లోకేషన్ల నేపథ్యంలో స్నేహం, ప్రేమతో కూడిన ఒక కాంప్లికేటెడ్ ట్రయాంగిల్ లవ్ స్టోరీగా ఈ సినిమా రాబోతుంది. ఈ ట్రైలర్ చూస్తుంటే రష్మిక -- షాహిద్ ప్రేమికుల కనిపిస్తుండగా కృతి సనన్ స్నేహితురాలిగా కనిపించబోతుంది. అయితే స్నేహంతో మొదలైన వీరి ప్రయాణం ఎలాంటి కాంప్లికేటెడ్ లవ్ ట్రయాంగిల్‌గా మారుతుంది అనేది సినిమా కథ. ఈ ట్రైలర్‌లో ఫస్ట్ పార్ట్‌లోని సూపర్ హిట్ సాంగ్ తుమ్ హీ హో బంధు రీమిక్స్ వెర్షన్ పాత జ్ఞాపకాలను గుర్తుచేస్తూ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. దినేష్ విజన్, లవ్ రంజన్, ప్రమిత ఆర్ విజన్, అంకుర్ గార్గ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రీతమ్ సంగీతం అందిస్తున్నారు.

## 'పెద్ది' బుకింగ్స్‌లో సునామీ..

### విడుదలకు ముందే రికార్డుల వేటలో రామ్ చరణ్ సినిమా!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాపై ప్రేక్షకుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రీసెంట్‌గా విజయవాడలో నిర్వహించిన 'పెద్ది' ప్రీ-రిలీజ్ ఈవెంట్ ఘనవిజయంగా నిలిచింది. భారీ సంఖ్యలో అభిమానులు హాజరై చిత్రబృందానికి తమ మద్దతు తెలిపారు. సినిమా విడుదలకు ఇంకా మూడు రోజులు ఉండగానే టికెట్ బుకింగ్స్‌లో 'పెద్ది' దూసుకుపోతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమవగా, అన్ని ప్రధాన కేంద్రాల్లో టిక్కెట్లకు భారీ డిమాండ్ కనిపిస్తోంది. తెలంగాణలో పూర్తి స్థాయి బుకింగ్స్ ఇంకా ప్రారంభం కాకపోయినా ప్రేక్షకుల్లో ఆసక్తి మాత్రం తారాస్థాయికి చేరుకుంది. గత 24 గంటల్లోనే ప్రముఖ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో దాదాపు 70 వేల టిక్కెట్లు అమ్ముడవడం విశేషం. గంటకు సగటున వెయ్యికి పైగా టిక్కెట్లు విక్రయమవుతూ, ఆ ప్లాట్‌ఫామ్ ట్రెండింగ్ జాబితాలో 'పెద్ది' అగ్రస్థానంలో కొనసాగుతోంది. బుకింగ్స్ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే ఈ సంఖ్యలు మరింత వేగంగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా 'పెద్ది'పై మంచి బజ్ నెలకొంది. నార్త్ ఇండియా, కర్ణాటక, తమిళనాడు, కేరళతో పాటు ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా సినిమా పట్ల ఆసక్తి పెరుగుతోంది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రీమియర్ షోల కోసం ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో భావోద్వేగాలు, యాక్షన్, గ్రామీణ నేపథ్యాన్ని మేళవిస్తూ రూపొందిన ఈ సినిమా సాధారణ కమర్షియల్ చిత్రాలకు భిన్నంగా ఉండబోతుందనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోంది. అలాగే కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, సీనియర్ నటుడు జగపతి బాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. రామ్ చరణ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లలో ఒకటిగా భావిస్తున్న 'పెద్ది'పై ట్రేడ్ వర్గాలు భారీ అంచనాలు పెట్టుకున్నాయి. అడ్వాన్స్ బుకింగ్స్‌కు వస్తున్న స్పందన చూస్తుంటే తొలి రోజు నుంచే భారీ ఓపెనింగ్స్ నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## సింగర్ సునీత తనయుడి ప్రేమ కథలో 'కొత్త మలుపు'.. టీజర్ రిలీజ్



ప్రముఖ గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొత్త మలుపు' జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. భైరవి ఆర్థ్యా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి శివ వరప్రసాద్ కేశనకుర్తి దర్శకత్వం వహించగా, తాటి బాలకృష్ణ నిర్మిస్తున్నారు. తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ మూవీని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల చేయనుంది. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో చిత్ర టీజర్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నటుడు భానుచందర్, ప్రముఖ గాయని సునీత, నిర్మాత సీ కళ్యాణ్, నటుడు రఘుబాబు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామీణ నేపథ్యంలోని రొమాంటిక్ ప్రేమకథగా తెరకెక్కిన ఈ చిత్రంలో ప్రేమ, సస్పెన్స్, వినోదం సమపాళ్లలో ఉంటాయని చిత్ర యూనిట్ తెలిపింది. ఆకాష్, భైరవి బావ--మరదళ్ల పాత్రల్లో కనిపించనున్నారు. రఘుబాబు, పృథ్వీ, ప్రభావతి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. యశ్వంత్ సంగీతం అందించారు. దర్శకుడు శివ వరప్రసాద్ కేశనకుర్తి మాట్లాడుతూ, "రొమాంటిక్ లవ్ సస్పెన్స్ జానర్‌లో ఈ సినిమాను రూపొందించాం. ఆకాష్--భైరవి జోడీ చాలా బాగా కుదిరింది. కోనసీమ అందాలను తెరపై ఆవిష్కరిస్తూ, మంచి కామెడీతో కూడిన కథను ప్రేక్షకులకు అందిస్తున్నాం. జూన్ 12న సినిమా విడుదల కానుంది" అన్నారు. గాయని సునీత మాట్లాడుతూ, 'ఆకాష్ ఎంతో కష్టపడే వ్యక్తి. మంచి స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నాను. ఇది అతనికి రెండో సినిమా. దర్శకుడు శివ ప్రేక్షకులకు వినోదాన్ని పంచే కథను తీసుకొచ్చారు. మైత్రి సంస్థ ఈ చిత్రానికి అండగా నిలవడం గర్వకారణం" అన్నారు. హీరో ఆకాష్ మాట్లాడుతూ..'ఈ చిత్రానికి మంచి కథ అందించిన దర్శకుడికి కృతజ్ఞతలు. మైత్రి మూవీస్ వంటి సంస్థ మద్దతు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది. మా అమ్మ సునీతతో పాటు చిత్ర యూనిట్ అందరికీ ధన్యవాదాలు'అన్నారు. హీరోయిన్ భైరవి ఆర్థ్యా మాట్లాడుతూ, 'నా కెరీర్‌లో 'కొత్త మలుపు' చాలా ప్రత్యేకమైన చిత్రం. ప్రేమ, సస్పెన్స్, హాస్యం కలగలిపిన ఈ కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుంది. ఆకాష్‌తో నా జోడీ, బావ--మరదళ్ల పాత్రలు ప్రేక్షకులను తప్పకుండా అలరిస్తాయి' అని చెప్పారు.



## అబద్ధపు ప్రచారాలు చేయలేను..

## 'ఫేక్ కలెక్షన్స్' పోస్టర్లపై యాక్షన్ కింగ్ అర్జున్ సంచలన వ్యాఖ్యలు

తన స్వీయ దర్శకత్వంలో, స్వంత నిర్మాణ సంస్థ శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా నిర్మించిన తాజా చిత్రం 'సీతా పయనం'. ఆయన కుమార్తె ఐశ్వర్య అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం ఇటీవల థియేటర్లలో విడుదలై మోస్తారు కలెక్షన్లను రాబట్టింది. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీలలో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ సినిమా కలెక్షన్లకు సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని అర్జున్ సర్జా తాజాగా పంచుకున్నాడు. ఈ సినిమా ప్రమోషన్స్ బాధ్యతను చూసుకునే ఒక మార్కెటింగ్ ఏజెన్సీ, కేవలం 4 రోజుల్లోనే ఈ చిత్రం రూ. 4 కోట్లు వసూలు చేసినట్లు ఒక పోస్టర్‌ను విడుదల చేద్దామని అర్జున్‌కు ప్రతిపాదించింది. దీనిపై స్పందించిన అర్జున్ ఆ మార్కెటింగ్ ఏజెన్సీ ప్రతిపాదనను తీవ్రంగా తిరస్కరిస్తూ, తనకు అంత డబ్బు అసలు రాలేదని, అలాంటప్పుడు అబద్ధపు వసూళ్లతో కూడిన ఫేక్ పోస్టర్లను ఎలా వేస్తామని వారిపై మండిపడినట్లు మీడియాకు వెల్లడించారు. ప్రస్తుతం సినిమాల్లో కలెక్షన్ల కోసమని ఫేక్ నంబర్లతో పోస్టర్లు వేయడం సర్వసాధారణంగా మారిన తరుణంలో, అర్జున్ నిజాయితీగా ఉంటూ అటువంటి తప్పుడు ప్రచారాలను తిరస్కరించడం విశేషమని నెటిజన్లు అతడిని ప్రశంసిస్తున్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,